ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 16, డిసెంబర్ 2025 | 16 పేజీలు




16లో...

## కొండాపురం భూగర్భ గనిలో రక్షణ పక్షోత్సవాలు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 15

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గనిలో సోమవారం రక్షణ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జిఎం దుర్గం రామచందర్, విశిష్ట అతిథి రక్షణ తనిఖీ



2లో..



# ముక్కోటి ఏర్పాట్లు సకాలంలో.. పూర్తి చేయాలి

- ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వవద్దు
- హంస వాహనం తనిఖీ చేసి ధృవీకరణ నివేదిక సమర్పించాలి
- మంచినీటి సరఫరా, వైద్యసేవలు, మరుగుదొడ్లు వంటి మౌళిక సదుపాయాలు పకడ్బందీగా నిర్వహించాలి
- భక్తులకు సరిపడా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలి
- ఏరు పండుగ ఏర్పాట్లు నేటి నుంచే ప్రారంభించాలి

భద్రాచలం, ప్రభాతవార్త

ఈనెల 29,30 తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామీ వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం నకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులందరి సహకారముతో అప్పగించిన విధులను సకాలంలో పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణపై డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశంలో సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో వివిధ శాఖల అధికారులకు నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ముక్కోటి మహోత్సవ పర్యవేక్షణ, బందోబస్తు



2లో..

# రేపే గ్రామ పంచాయతీ.. చివరి పోరు

- అభ్యర్థుల ప్రచారం సమాప్తం...
- గ్రామాల్లో అలుముకున్న నిశ్శబ్దం...
- నేడు పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ పంపిణీ
- ఏడు పంచాయతీలకు రేపు పోలింగ్
- బరిలో 156 సర్పంచ్, 1340 వార్డులకు ఎన్నికలు...
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

కొత్తగూడెం, డిసెంబర్ 15 ప్రధాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మూడో విడత పోలింగ్ తో పరిసమాప్తం కానుంది. సుమారు రెండేళ్ల వరకు మూగబోయిన పంచాయతీలు నూతన పాలకవర్గాలతో కొత్త శోభను సంతరించుకొనున్నాయి. పాలకవర్గాలు లేక కుంటుపడిన పంచాయితీ పాలనకు నూతన సర్పంచ్ల రాకతో పునర్జీవం లభించనుంది. జిల్లాలో రెండు విడతల్లో పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తికాగా మూడో విడత పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మూడో విడత పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో భాగంగా సోమవారం సాయంత్రం ఐదు గంటల నుంచి ప్రచారం ముగిసింది. ఇన్ని రోజులు పంచాయితీల్లో నెలకొన్న సందడి ఒక్కసారిగా నిశ్శబ్దమైంది. హోరాహోరీగా ఉదయం నుంచి సాయంత్రం వరకు మైకుల ద్వారా ప్రత్యేకంగా అభ్యర్థులు ఇంటింటికి తిరుగుతూ నిర్వహించిన ప్రచారానికి తెరపడింది. జిల్లాలోని ఏడు మండలాల్లో మూడో విడత ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం తగిన ఏర్పాట్లు పూర్తి చేసింది. మొత్తం 156 పంచాయితీలు, 1340 వార్డులకు గాను 1340



2లో..

# బ్యాలెట్ బాక్స్‌ల్లో.. కామ్రేడ్ల ఓట్లు గలగల

- కాంగ్రెస్‌తో సిపిఐ బిఆర్ఎస్ తో సిపిఎం దోస్తానా
- పొత్తుల పుణ్యమా అని నాలుగు సీట్లు వెనకేసుకుంటున్న ఎర్ర జెండా పార్టీలు
- ఎంపీటీసీ.. జెడ్పీటీసీలపై కన్నేస్తున్న కామ్రేడ్స్

ఖమ్మం డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీలకు పూర్వ వైభవం వచ్చినట్లే కనిపిస్తుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల పుణ్యమా అని కామ్రేడ్స్ నాలుగు సీట్లు వెనకేసుకుంటున్నారు. బలం, బలగం ఎలా ఉన్నా పొత్తుల పుణ్యమా అని కాస్త గ్రామాలలో కాలర్ ఎగరేసే పరిస్థితులకు వచ్చినట్లు ఫలితాలు వెల్లడిస్తున్నాయి. కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న ఖమ్మం జిల్లా ఖ్యాతిని మరో మారు తెరచాటున తమ ఉనికిని కాపాడుకుంటూ జండాను పైకెత్తుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ కి సిపిఐ మద్దతు తెలపగా, ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీకి సిపిఎం తమ మద్దతును తెలియజేస్తూ ఎన్నికల క్షేత్రంలో దిగాయి. గత దశాబ్ద కాలంగా కామ్రేడ్లు గ్రామాలలో తమ ఉనికి సన్నగిల్లుతూ వస్తూ ఉంది. కమ్యూనిస్టుల భావజాలం ఎలా ఉన్నా తమ బలం మాత్రం

## ముక్కోటి ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాట్లు రెవెన్యూ, పోలీస్ శాఖ సమన్వయంతో చేయడం జరుగుతుందని, లాడ్జి, హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించి ధరలు నిర్ణయించామని అన్నారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని, భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎస్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి ధృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అధికారులను అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వాణ ఎంపీడీవో తాసిల్దార్ చూసుకోవాలని, దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టే విధంగా సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి సెక్టార్కు ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని అన్నారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా అయ్యే విధంగా డిఇ డబ్ల్యు ఎస్, పబ్లిక్ హెల్త్ శాఖ వారు చూసుకోవాలని, భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను, ఎవరైనా భక్తులు తప్పిపోతే తెలియజేసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఐ ఎన్ డి పి ఆర్ శాఖ వారికి ఆదేశించారు. ఆర్టీసీ తరపున వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సరిపడా బస్సులు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ తరపున పర్ణశాల మరియు భద్రాచలంలో మెడికల్ టీమ్లు పర్యవేక్షణతో పాటు అంబులెన్సులు ఏరియా ఆసుపత్రిలో పది బెడ్లు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని డి ఎం హెచ్ ఓ కు ఆదేశించారు. భక్తుల వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. తెప్పోత్సవం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు, భద్రాచలం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుచుటకు గాను గత సంవత్సరం ఏర్పాట్లు చేసిన మాదిరిగానే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు అలాగే ఏరు ఫెస్టివల్ కు సంబంధించిన పనులు రేపటినుండి ప్రారంభించాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉన్నందున ఘనంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భద్రాచలం యొక్క ప్రాముఖ్యతను తెలిపే విధంగా ఇప్పటికే గోడపత్రికలను పంపిణీ చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా భక్తులు అధిక సంఖ్యలో రావచ్చని,

భద్రాచలాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి పరుచుటకు గాను గిరిజన మ్యూజియం మరియు దుమ్ముగూడెంలోని బొజ్జిగుప్ప గ్రామాన్ని పర్యాటకులు సందర్శించి గిరిజనుల యొక్క సాంప్రదాయం కట్టడాలు, పర్యాటకులు ఆహ్లాదకరంగా గడపడానికి వివిధ రకాల సాంప్రదాయమైన ఇండ్లు, అదేవిధంగా అదేవిధంగా గోదావరిలో పుట్టి ప్రయాణం చేయడానికి సంబంధిత ఈతగాళ్లకు ఈనెల 22, 23 తేదీలలో ప్రత్యేక శిక్షణ అందించాలని, తెప్పోత్సవ మహోత్సవం తిలకించడానికి వచ్చే భక్తులకు కానీ, ప్రజలకు కానీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఘనంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈవో శ్రవణ్ కుమార్, ఎస్ ఎస్ ఆర్ డి ఈ ఈ రవీంద్రనాథ్, ఇరిగేషన్ ఏఈ శ్యామ్, ఏడీఎం హెచ్ ఓ సైదులు, విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్, ఆర్ అండ్ బి డి సతీష్, మద్య శాఖ అధికారి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్, వివిధ శాఖల డివిజన్ అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## రేపే చివరి పోరు...

(మొదటి పేజీ తరువాయి..)

పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మంగళవారం ఆయా మండల కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయనున్నారు. బుధవారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ప్రక్రియ, మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ఆ తర్వాత ఫలితాలు వెల్లడించనున్నారు ఇందుకోసం పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.

**మూడో విడతలో మండలాలు ఇవే...**

మూడో విడత పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధులయ్యారు. ఆళ్ళపల్లి మండలంలో 12 పంచాయతీలు, 90 వార్డులు ఉన్నాయి. వీటికి గాను 90 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గుండాల మండలంలో 11 పంచాయతీలు, 96 వార్డులు ఉన్నాయి. వీటి కోసం 96 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా జూలూరుపాడు మండలంలో 24 పంచాయతీలు, 198 వార్డులకు గాను 198 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో 31 పంచాయతీలు, 260 వార్డులకు గాను 260 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా సుజాత నగర్ మండలంలో 13 పంచాయతీలు 110 వార్డులు ఉన్నాయి. వీటి కోసం 110 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా టేకులపల్లి మండలంలో 36 పంచాయతీల గాను 312 వార్డులకు గాను 312 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇల్లందు మండలంలో 29 పంచాయితీలు 274 వార్డులు ఉండగా 274 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం మూడో విడత పోలింగ్ జరుగునున్న ఏడు మండలాల్లో 156 పంచాయతీలు, 1340 వార్డులకు ఆదివారం ఎన్నికలు జరుగునున్నాయి. వీటికోసం 1340 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## బ్యాలెట్ బాక్స్‌లో కామ్రేడ్ల ఓట్లు గలగల

(మొదటి పేజీ తరువాయి..)

నామ మాత్రమే అని గత అనేక ఎన్నికలలో వెల్లడయ్యాయి. అధికారంలో ఉన్న పార్టీపై ఉద్యమాలు చేయటం ఆ పార్టీ ఓడిపోయాక ప్రతిపక్షంలోకి వచ్చాక తిరిగి వారికే మద్దతు తెలియజేస్తూ అనేక ఉద్యమాలు చేసిన ఘటనలు ఉండనే ఉన్నాయి. కమ్యూనిస్టుల పనితీరు ఎలా ఉన్నా తమ భావజాలాన్ని కాపాడుకోవడం కోసం శతవిధాల ప్రయత్నం చేసిన ఒకటి అర సీట్లతోనే సరి పెట్టుకునేవారు. ఈసారి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ఇప్పటికే రెండు దఫాలుగా ఎన్నికలు పూర్తయ్యాయి. ఈ ఎన్నికలలో ప్రధానంగా సిపిఐ, సిపిఎం పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేసి పూర్వ వైభవానికి నాంది పలుకుతున్నారు. కాంగ్రెస్ కు మద్దతుగా సిపిఐ, బి ఆర్ ఎస్ పార్టీకి మద్దతుగా సిపిఎం పార్టీ నిలవడంతో వారి సహకారంతో గ్రామాలలో ఎర్రజెండా రెపరెపలు అక్కడక్కడ కనిపిస్తున్నాయి. ఎన్నికల ఫలితాలను ఒకసారి పరిశీలిస్తే.. జిల్లాలో జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఫలితాలలో సిపిఎం కు 10 సర్పంచ్ స్థానాలు, సిపిఐ కి 6 సర్పంచ్ స్థానాలు దక్కాయి. వీటిల్లో సిపిఎం కు మధిర మండలంలో ఒక స్థానం, బోనకల్ మండలంలో మూడు స్థానాలు, చింతకాని మండలంలో నాలుగు సర్పంచ్ స్థానాలు, వైరా మండలంలో ఒక స్థానం, కొణిజర్ల మండలంలో మరొక స్థానం కల్పి మొత్తం 10 స్థానాలు దక్కాయి. సిపిఐ పార్టీకి చింతకాని మండలంలో ఐదు స్థానాలు, కొణిజర్ల మండలంలో ఒక స్థానం కల్పి మొత్తం ఆరు సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించారు. వీటిల్లో ఇతరులు ఆరు స్థానాల్లో, బిఆర్ఎస్ 34 స్థానాలలో, కాంగ్రెస్ 136 స్థానాలలో విజయం సాధించారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కామ్రేడ్ల ఓట్లు కీలకంగా మారాయి. కామ్రేడ్లు పోటీ చేసిన స్థానాలలో ఇటు కాంగ్రెస్ అటు బి ఆర్ ఎస్ ఓట్లు నమోదు కావడం వల్ల ఎర్రజెండా పార్టీల మనుగడ ప్రస్తుతం మూడు పూలు ఆరు కాయలు మాదిరిగా దూసుకుపోతున్నాయి. రెండవ విడుతలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో సిపిఎం 13 స్థానాల్లో విజయ ఢంక మోగించగా, నాలుగు స్థానాలలో సిపిఐ విజయం సాధించారు. సిపిఎం కు లభించిన సర్పంచ్ స్థానాలలో నేలకొండపల్లి మండలంలో రెండు సర్పంచ్ స్థానాలు, తిరుమలాయపాలెం మండలంలో మరో రెండు సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకోగా, ఖమ్మం రూరల్ మండలంలో నాలుగు స్థానాలు, ముదిగొండ మండలంలో ఐదు స్థానాలు కలిపి మొత్తం 13 స్థానాల్లో సిపిఎం దూకుడు ప్రదర్శించి పూర్వ వైభవానికి నాంది పలికారు. ఇటు సిపిఐ పార్టీ కూడా కాంగ్రెస్ ఓటర్ల మద్దతుతో ఖమ్మం రూరల్ మండలంలో మూడు స్థానాలు, కామేపల్లి మండలంలో మరో స్థానం కలుపుకొని మొత్తం నాలుగు స్థానాల్లో విజయ ఢంక మోగించారు. రెండు విడతలు కలిపి సిపిఎం పార్టీకి 23 స్థానాలు, సిపిఐ పార్టీకి 10 స్థానాలలో విజయం సాధించారు. సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ ఒక స్థానంలో విజయం సాధించారు. రెండు విడతలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కామ్రేడ్స్ మార్కు కొనసాగడంతో ఇప్పుడు ఎక్కడ చూసినా.. ఏ టీ స్టాల్ వద్ద నలుగురు కలిసినా ప్రధానంగా కామ్రేడ్స్ మార్కు పైనే చర్చ జరుగుతుంది. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీ ఒంటరిగా ముందుకు వెళ్లే పరిస్థితులు లేకపోవడంతో పొత్తుల బంధం తో తలాకొన్ని సీట్లు పంచుకున్నట్లయింది. కమ్యూనిస్టు పార్టీలతో ఇవాళ పొత్తు ఉన్న, లేకపోయినా వారి బలం గ్రామస్థాయిలో పెరిగిపోతే ఎప్పటికైనా తారుమారు పోరు ఉండే అవకాశాలు లేకపోలేదు. ప్రస్తుత రాజకీయ పరిణామాల్లో వీరి అవసరం వారికి వారిఅవసరం వీరికి ఉపయోగపడుతుంది.

మొత్తం మీద ఇదే ఊపు ఉంటే కామ్రేడ్ల ఉనికి మరోసారి ఖమ్మం ఖిల్లా పై రెపరెపలాడే పరిస్థితులు కనిపిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీలు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం అమావాస కు పున్నమికి నామ్ కే వాస్తు ఆందోళనలు చేపట్టి మామ అనిపించుకునే పరిస్థితుల నుంచి పంచాయతీ ఎన్నికల బ్యాలెట్ బాక్స్ లో నాలుగు ఓట్లు గలగల మూగడంతో గ్రామాలలో కామ్రేడ్స్ మంచి జోష్ మీద ఉన్నారు. రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో తమ సత్తా చాటేందుకు వ్యూహంగా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద ఖమ్మం జిల్లాలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల ఫలితాలు అన్ని పార్టీలకు జీవం పోసినట్లు అయింది. ఫలితాల పట్టికలలో ఎర్రజెండా పార్టీల ప్రభావం కనిపిస్తూ ఉండటం వల్ల ఇప్పుడు ఎక్కడ చూసినా ఎర్రజెండా పార్టీ కార్యకర్తలను హలో కామ్రేడ్స్ అంటూ సంబోధిస్తూ ఉండటం విశేషం.

## 17న జరిగే మూడవ విడత పోలింగ్ సమన్వయంతో నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినట్లే మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయంగా పనిచేసి పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఈనెల 17వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరిగే దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో చేయాలిసిన ఏర్పాట్లపైన అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, జడ్పీ సీఈఓ, ఆర్డీవోలు, డిఆర్డీవో, డి.ఎస్‌డిఓ, ఆర్టీఓ, మండల స్పెషల్ అధికారులు, డీఎ్పిఓ, కలెక్టరేట్ ఏఓ, సూపరింటెండెంట్‌లు, ఈడి ఎం, తహసీల్దార్లతో సోమవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూచేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్, కౌంటింగ్ మొదలగు అంశాలమీద దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో మెటీరియల్ పంపిణీ సరిగ్గా జరగాలన్నారు. పోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహారం తదితర సదుపాయాలు ఉండాలన్నారు. పోలింగ్‌కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండాలన్నారు. కౌంటింగ్ వేగవంతం అయ్యేందుకు సరిపడా సిబ్బందిని పెట్టుకోవాలన్నారు. పోలింగ్ రోజే ఉపసర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేయాలన్నారు. పోలింగ్, కౌంటింగ్‌కి సంబంధించి నరిపోర్ట్‌లన్నీ నిర్దేశిత సమయంలో ఫార్మాట్‌లకు తగ్గట్టుగా టి-పోల్‌లో సబ్మిట్ చేయాలన్నారు. నోడల్ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు, మండల స్పెషల్ అధికారులు, జోనల్ ఆఫీసర్‌లు, ఆర్వోలు, పిఒలు, ఓపిఓ లు, మైక్రో అబ్జర్వర్‌లు, వివిధ శాఖలకి చెందిన అధికారులు సమన్వయంగా పనిచేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు.

## సివిల్ ఆస్పత్రిలో పునః ప్రారంభమైన ప్రసవాలు

**చిట్యాల, డిసెంబర్ 15 ప్రభాతవార్త;**



మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో గత కొంతకాలంగా నిలిచి పోయిన ప్రసవాలు సోమవారం నుండి పునః ప్రారంభమయ్యాయి. గైనకాలజిస్ట్ కావ్య విధుల్లో చేరడంతో ప్రస వాలు అందుబాటులోకి వచ్చాయి. ఆస్పత్రి ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీకాంత్ అనస్తీయా వైద్య సేవలు అందించడంతో సివిల్ ఆస్పత్రిలో ప్రసవాల ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో మండలంలోని ప్రజలు, ప్రధానంగా గర్భిణీలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**ఖానాపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ఈనెల 17న జరగనున్న మూడో విడత ఎన్నికల ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ, బ్యాలెట్ బాక్సుల సీల్, లాజిస్టిక్స్ నిర్వహణ, ఎన్నికల సిబ్బంది కేటాయింపు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. సమర్థవంతమైన, పారదర్శకమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా అన్ని శాఖలతో పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామాగ్రికి, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవో ఉమారాణి, సుమ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, బిసిడిఓ పుష్పలత, డిఎస్సిడిఓ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో అద్వైత, ఎమ్మార్వో రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి



**వైరా టౌన్ డిసెంబర్ 15 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపల్టి పరిధిలోని అమరజీవి,పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమావిశ్వేశ్వరరావు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం తన ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.వారి త్యాగ ఫలితంగానే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందని నేటి తరాల వారు ఆశయాలను స్మరించుకొని సమాజసేవలో ముందుకు సాగాలని




పిలుపునిచ్చారు. . ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లికిరణ్ మాట్లాడుతూ.అమరజీవి పొట్టి శ్రీరాములు మహోన్నతమైన వ్యక్తి త్యాగం వల్లే మనకి ప్రత్యేకమైన రాష్ట్రం వచ్చింది అలాంటి అమరజీవి పొట్టి శ్రీరాములు 73వవర్ధంతిని ఘనంగా నిర్వహించుకున్నామని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యకళ్యాణమండపం ఉపాధ్యక్షులు నూకలశ్రీనివాసరావు,కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, గజ్జల కృష్ణమూర్తి, అనుమోలు భాస్కరరావు, గ్రంధి లక్ష్మీ కొత్తూరు రమణ,నూకల ప్రసాద్,కొల్లా రాంబాబు, యాండ్రపూడి శివశంకర్, వజినేపల్లిరవి,మిట్టపల్లి మహాలక్ష్మి నూకల అన్నపూర్ణ, రాయల అన్నపూర్ణ,రాయల రోజా, బొగ్గవరపుసునీత, మిట్టపల్లి రాజ్యలక్ష్మి, గజ్జల మణి, నూకల వాణిశ్రీ, అనుమోలు కుమారి,కోదుమూరి భాగ్యలక్ష్మి, మిట్టపల్లి మహాలక్ష్మి పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

### నాలుగో సారి విజయం సాధించిన ముచ్చర్ల సర్పంచ్ లూసి ని అభినం దించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

**కామేపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయ తీలో సర్పంచ్ గా నాలుగో సారి విజయం సాధించిన జాటోత్ జాయ్ లూసీ ని ఇ ల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్ సోమవారం అభినం దించారు.శాలువా కప్పి సత్కరించారు.స్వీ ట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ తీర్థాల చిదంబరావు,నాయకులు మూడ్ మహేందర్, వెంకటేశ్వర్లు, బాబు,హను మంత రావు,కోల లక్ష్మీనా రాయణ,గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య...



**పాల్వంచ క్రైమ్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**

పాల్వంచ వెంగళరావు కాలనీ కి చెందిన ధారవత్ హరినాథ్ (40) గత రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసున్నాడు. మృతుడి భార్య శృతిలయ ములుగు జిల్లా వాజేడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తుంది. ఇద్దరికీ తరచూ గొడవలు జరిగేవి. మృతదేహం పై గాయాలు ఉండటంతో మృతుడి తల్లి, బంధువులు అనుమానం వ్యక్తం చేస్తూ భార్య శృతిలయ భర్తను చంపి ఉరివేసిందని, ఆమెను అరెస్టు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ పాల్వంచ బస్టాండ్ ఎదురు జాతీయ రహదారిపై మృతదేహంతో సోమవారం ధర్నా నిర్వహించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి బంధువులకు సర్దిచెప్పిన వినకపోవడంతో కొంత ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్ఐ సుమన్ తెలిపారు.

## భద్రాచలంలో మహిళ ఆత్మహత్యాయత్నం కలకలం రేపిన సెల్ఫీ వీడియో

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో సోమవారం ఉదయం ఒక మహిళ అధికంగా నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కాగా తాను మాత్రలు మింగేముందు తీసిన సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమాల్లో కలకలం రేపింది. వివరాలలోకి వెళితే... మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలిగా పనిచేస్తున్న మేకల లతా వద్దకు ఒక బాధిత మహిళా తనకు అన్యాయం జరిగిందని, నాకు న్యాయం చేయాలని వేడుకోగా.. బాధిత మహిళ తరపున పోరాటం చేయగా పలువురు దళిత సంఘం నాయకులు వేధింపులకు గురి చేశారని, వారి వేధింపులు తాళలేకనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నానని, నన్ను వేధించిన నిందితులను కఠినంగా శిక్షించాలని సెల్ఫీ వీడియో ద్వారా మేకల లత వాపోయింది. అనంతరం నిద్ర మాత్రలు మింగగా గమనించిన స్థానికులు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు మేకల లతను తీసుకుని వెళ్లారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.

## నేడు కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు

**కామేపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో హుండీలను మంగళవారం ఉదయం 10:30 గంటల కు లెక్కిస్తున్నట్లు ఆలయ నిర్వహణ అధి కారి నల్లమోతు శేషయ్య సోమవారం తెలిపారు.భక్తులు, గ్రామస్తుల సమక్షంలో హుండీలను లెక్కించడం జరుగుతుంద న్నారు.

## యాదగిరిగుట్టలో నేడు గిరిప్రదక్షిణ

**యాదగిరిగుట్ట , డిసెంబర్ 15, ప్రభాతవార్త :**

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వయంభువుగా కొలువైన యాదగిరి కొండ చుట్టూ శ్రీ స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా మంగళవారం విశేషంగా భక్తులు గిరి ప్రదక్షిణ చేయనున్నారు. వైకుంఠ ద్వారం వద్ద ఉద యం 6 గంటల ప్రాంతంలో మొదటగా శ్రీ స్వామివారికి, అమ్మవారికి పూజ లు చేసి గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తారు. కొండ చుట్టూ దాదాపు రెండున్నర కిలోమీటర్ల పొడవున ఈ గిరిప్రదక్షిణ కొనసాగనుంది. దారి పొడవునా శ్రీ స్వామివారి నామస్మరణతో... మేళతాళాలతో, భజనలతో గిరి ప్రదక్షిణ కొనసాగిస్తారు. ఒక ఆధ్యాత్మిక ప్రవాహంలా కొనసాగే ఈ గిరిప్రదక్షిణలో వేలాదిమంది భక్తులు పాల్గొంటారు. స్వామివారి పాదాలకు నమస్కరించి భక్తులు మొక్కులు మొక్కుకుంటారు. పవిత్రమైన గిరిప్రదక్షిణలో పాల్గొంటే పాపాలు తొలగుతాయని, కోరిన కోరికలు తీరుతాయని భక్తులు భావిస్తారు.

## అమరజీవి ఆశయ సాధనకు కృషి చేయాలి..

**కోదాడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వైశ్య సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 58 రోజులపాటు ఆమరణ దీక్ష చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు అన్నారు. పట్టుదలతో ప్రయత్నిస్తే సాధ్యం కానిదంటూ ఏదీ లేదని నిరూపించిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు అన్నారు.

# నేరాలు-దారుణాలు

## తాటిపూడి సర్పంచ్ జవ్వాజి దంపతులకు సన్మానం



**వైరా రూరల్ డిసెంబర్ 15 (ప్రభాతవార్త)**

వైరా మండలం తాటిపూడి గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు దంపతులను నాగరాజు స్నేహితులు మరియు మిత్ర మండలి సభ్యులు వారి నివాసం నందు తాటిపూడి గ్రామంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా పలువురు స్నేహితులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి కృష్ణయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష్ణ, ప్రేమ్చంద్ ,గొల్లమందల విజయ్ ,పులి కృష్ణార్జున్ ,ప్రశాంత్, డేవిడ్ ,మాతంగిరాము ,సాంబతిని లక్ష్మణరావు, మణిదీప్ ,పొన్నం ప్రసాద్ తదితరులు ఉన్నారు

### తాళ్లగూడెం,టేకుల తండా సర్పంచ్ లకు అభినందన



**కామేపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం తాళ్లగూడెం,టేకుల తండా పంచాయతీలలో విజయం సాధిం చిన నూతన సర్పంచ్ లు లకావత్ సునీ త,జరపల రెడ్డి,టేకులతండా ఉప సర్పం చ్ లకావత్ నందా ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చ ర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సోమవారం అభినందించారు.శాలు వా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు,కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, నాయకులు మద్దినేని నరసింహారావు, నల్లమోతు రవి,నల్లమోతు వెంకటనర సయ్య,పుచ్చకాయల ప్రభాకర్,పుచ్చకా యల అప్పారావు,ఏపూరి పెద్ద మల్లి కార్జున రావ్మసింగం వెంకన్న,మాజీ సర్పంచ్ లకావత్,మంగీలాల్,సపావట్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## బోడెపుడి కాలనీ లో వెలగని వీధిలైట్లు సమస్యపై కలెక్టర్కు వినతి



**వైరా టౌన్ డిసెంబర్ 15 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి అగ్రహారం 8వ వార్డు బోడేపూడి కాలనీలో 55 వీధిలైట్లు కాలిపోయి గత నెల రోజులుగా.ఆ వీధిలైట్లు వెలగకపోవడంతో.ఆ సమస్యపై కాలనీ వాసులు పెద్దలు వైరా మున్సిపాలిటీ కమిషనర్ గురు లింగం కు వినతి పత్రాన్ని అందజేశారు.20వ తారీకు లోపు తప్పనిసరిగా వీధిలైట్లు వెలిగేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం కలెక్టరేట్లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలిసి వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు. కాలనీ సమస్యలపై అధికారులకు కలిసి వినతిపత్రం ఇచ్చినవారు. పూర్ణ కంటి రామారావు,కోట నాగేశ్వరరావు, పనితీ సైదులు,కోట వెంకటేశ్వరరావు, గద్దల అనాకర్, నందిగామ మనోహర్, మరకాల కృష్ణ, వరపర్ల సంసోన్, కన్నెగంటి హుస్సేన్, షేక్ షావుద్దీన్ తదితరులు వినతి పత్రం అందజేశారు.

# విజయవంతమైన ఆల్ పెన్షనర్స్ ఏడవ మహాసభ

**నూతన డివిజన్ కమిటీ ఎన్నిక**

**మరలా అధ్యక్షుడిగా బంధు వెంకటేశ్వరరావు**

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త : భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఏడవ మహాసభ ఉత్సాహపూరిత వాతావరణంలో శ్రీ చిన్న జీయర్ స్వామి మఠంలో బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో పెన్షనర్ల సమస్యలపై చర్చించి ప్రభుత్వాన్ని కోరుతూ పెన్షనర్లకు ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన ఐదు డిఏలను తక్షణమే ఇవ్వాలని(2) పి ఆర్ సి 40 తో ప్రకటించాలని(3) నగదు రహిత హెల్త్ కార్డులు ఇవ్వాలని (4) ప్రతి జిల్లాకు వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది కార్యదర్శి నివేదికను ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ ప్రవేశపెట్టగా ఆర్థిక నివేదికను ట్రెజరర్ డి.కృష్ణమూర్తి ప్రవేశపెట్టగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం భద్రాచలం డివిజన్ నూతన కమిటీను ఎన్నుకున్నారు. ఆల్



పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవిఎస్ఎస్ నారాయణ సమక్షంలో ఎన్నికలు నిర్వహించగా... భద్రాచలం డివిజన్ కమిటీని సభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ తరుణంలో మరల అధ్యక్షులుగా బంధు వెంకటేశ్వరరావు ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారిగా డి. కృష్ణమూర్తి, సహాయకోశాధికారిగా నాళం సత్యనారాయణ, గౌరవ సలహాదారుగా మాదిరెడ్డి రామ్మోహన్రావు, ఐదుగురుని ఉపాధ్యక్షులుగా, ఐదుగురుని కార్యదర్శులుగా, 24 మందిని కార్యవర్గ సభ్యులుగా మరియు ఆడిట్ కమిటీ సెక్రటరీగా శ్రీ సోంపాక రాజబాబుని ఆడిట్ కమిటీ సెక్రటరీ సహాయకులుగా టీ. శివప్రసాద్, జి. మురళీకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశానికి ముందుగా జిల్లా ఆల్పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లగుళ్ల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సంఘ ఉద్యమ పతాకాన్ని అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ఎగురవేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన భద్రాచలం మేజర్ పంచాయతీ సర్పంచ్ పూణెం కృష్ణ, లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు కమలా రాజశేఖర్, భద్రాచలం ఎంఈఓ టి.రమ, మారుతి నర్సింగ్ కళాశాల అధినేత డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు, రిటైర్డ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ తిప్పన సిద్ధులు, ఆల్ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు లలిత, 20వ వార్డు గెలుపొందిన సభ్యురాలు ఇరప అనసూయ తదితరులను శాలువలతో ఘనంగా సత్కరించారు.

# పేదోడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిది

**మాజీ సొసైటీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి**

బూర్గంపహాడ్, డిసెంబర్ 16, ప్రభాత వార్త: పేదోడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదని మాజీ సొసైటీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సోంపల్లి గ్రామ పంచాయితీలో పైలెట్ ప్రాజెక్ట్ కింద నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును లబ్దిదారులు పద్మ, శ్రీనివాసరావు దంపతుల ఇంటి గృహప్రవేశానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తాటి లక్ష్మీతో పాటు ఆయనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ముందుగా వారు నూతన గృహాన్ని లబ్దిదారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు



సర్పంచ్ తాటి లక్ష్మీ, వీరాంజనేయులు దంపతులు లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇల్లు రానున్న మూడు సంవత్సరాలలో దశల వారీగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేత మంజూరు చేయిస్తామని తెలిపారు. గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద 135 ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసిందని కొన్ని పూర్తి కావడం జరిగిందని, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. త్వరలో పూర్తి అయిన ఇందిరమ్మ ఇళ్లను స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లుచే ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నస్కూరి లక్ష్మీ నారాయణ, మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, వార్డు మెంబర్ బోరెం గాయత్రి, నాయకులు పండగ రాములు, పండగ వెంకటేశ్వర్లు(చెన్నం), బోరెం మోహన్రావు, సిహెచ్ నరసింహారావు, పండగ వెంకటి, బోరెం శ్రీను, సిహెచ్ రామారావు, యువజన నాయకులు నస్కూరి క్రాంతి కుమార్, బోరెం సంపత్ కుమార్, పెంకే నాగేంద్రబాబు, బోరెం రవి, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ కు పూర్వ వైభవం

**సర్పంచ్ ఎన్నికల స్ఫూర్తితో ముందుకు సాగాలి**



దుమ్ముగూడెం,ప్రభాతవార్త దుమ్ముగూడెం మండలంలో సిపిఐ పార్టీకి పూర్వ వైభవం వచ్చేలా కార్యకర్తలు చేసినకృషి మరువలేనిదని గ్రామపంచాయతీ ఎన్నికల స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో కూడా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు రావులపల్లి రవికుమార్ అన్నారు లక్ష్మీనగరం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు ఉపసర్పంచులతో మండల కౌన్సిల్ సమావేశం సి.పి.ఐ పార్టీ మండల కార్యదర్శి బొల్లోజు వేణు అధ్యక్షతన సోమవారం జరిగింది ఈ సందర్భంగా రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థులు నాలుగు స్థానాల్లో పోటీ చేసి నాలుగు కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు కృషి చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు గ్రామాల్లో ఉన్న సమస్యలపై దృష్టి సారించాలని ఒక నివేదికను తయారు చేసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు అలాగే ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రానున్న జడ్పిటిసి ఎంపిటీసీ ఎన్నికల్లో కార్యకర్తలు సిపిఐ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు అనంతరం ఎన్నికైన సభ్యుల ను అభినందించారు నూతనంగా ఎన్నికైన సభ్యులందరూ రావులపల్లి రవికుమార్ ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి కాక వెంకటేశ్వర్లు తాటిపూడి రమేష్ నోముల రామిరెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచులు కుంజా ప్రమీల అజ్మీర శైలజ కుంజ కనకరత్నం పాయం వెంకటేశ్వర్లు పలువురు ఉపసర్పంచులు వార్డు సభ్యులు సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కట్ట మైసమ్మ తల్లిని దర్శించుకున్న సర్పంచ్ కిషోర్

సారపాక ,డిసెంబర్ 16, ప్రభాత వార్త:



సారపాక గ్రామం లోని సుందరయ్య నగర్‌లోని కట్ట మైసమ్మ తల్లి ఆలయాన్ని సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్ దర్శించుకున్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామ అభివృద్ధి బాటలో నడవాలని కొబ్బరికాయ కొట్టి మొక్కుకున్నారు. అనంతరం సుందరయ్య ప్రాంత వాసులు ఏసుబాబు తన స్వగృహంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు గ్రామ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. గ్రామ సర్పంచ్ గా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని న్యాయం చేసే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఐటియు జాతీయ మహాసభల జయప్రదం చేయండి

**జయప్రదం కొరకు జెండా ఆవిష్కరణలు**



**చర్ల ప్రభాతవార్త :** సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు సభ్యులు ఇండ్ల ముందు సిఐటియు జెండా ఆవిష్కరణలు జరపాలని సిఐటియు అఖిల భారత కమిటీ పిలుపుమేరకు మండల వ్యాప్తంగా సిఐటియు అనుబంధ రంగాల కార్మికులు తమ ఇళ్ళ ముందు సిఐటియు జెండాలను కట్టి మహాసభలు జయప్రదం చేయాలని నినాదాలు చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెల్చిన నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని నాదాలు చేశారు. స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు నిర్వహించే పోరాటాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. జెండా ఆవిష్కరణలో సీఐటీయూ మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, నాయకులు రవి,,స్వరూప, సుభద్ర, పద్మ భానుమతి అనురాధ తదితరులు పాల్గొన్నారు.




# జానకి సదనం గది నిర్మాణం నిమిత్తం భారీ విరాళం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో భక్తులు బస చేసేందుకు సరసమైన ధరలకు అద్దెకు ఇచ్చుటకు నిర్మిస్తున్న జానకి సదనం సత్రంలోని ఒక గది నిర్మాణానికి సోమవారం భారీ విరాళం సమకూరింది. ఖమ్మం కు చెందిన శ్రీరంగం వకుల భాష్యం అనే వ్యక్తి రూ.12 లక్షలు దేవస్థాన సహాయ కార్య నిర్వహణ అధికారి శ్రావణ్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు దర్శన ఏర్పాట్లు గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయి బాబా పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిం దెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగల్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# వైద్య చికిత్సల కోసం వసుధ ఆర్థిక చేయూత

భద్రాచలం టౌన్, ప్రభాత వార్త : అనారోగ్యంతో వైద్య చికిత్సలు పొందుతున్న వారికి వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందజేసింది. బూర్గంపాడు మండలం గౌతమీపురం కు చెందిన హుస్సేన్ బి, భద్రాచలం కు చెందిన వెంకటేశ్వర్లు తమకు వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంతెన వెంకట రామరాజును అభ్యర్థించారు. ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన ఆయన వారు ఇరువురికి ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజును కోరారు. ఈ నేపథ్యంలో బూర్గంపాడు మండలం గౌతమి పురంకు చెందిన హుస్సేన్ బి కి పదివేల రూపాయలను భద్రాచలంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య చేతుల మీదుగా అందజేశారు. అలాగే భద్రాచలం కు చెందిన వెంకటేశ్వర్లు కు వైద్య చికిత్స కోసం ఆయన సతీమణి నాగలక్ష్మి కి రూ.5000 భద్రాద్రి దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. రవీంద్రనాథ్ అందజేశారు.



# అభివృద్ధికి పట్టం కట్టండి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని లక్నేపల్లి, రామవరం, గురజాల గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో ప్రజా పాలనను విజయవంతం చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ ల అమలుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో గ్రామాలలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా లేదని డబల్ బెడ్ రూమ్ ల ఇండ్ల నిర్మాణం పేరుతో



ప్రజలను మోసం చేశారన్నారు. నిరుపేదల ఇంటి కల సహకారం కావాలనే లక్ష్యంతో నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరి చేయించామని, కొన్ని గ్రామాలలో ఇండ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తి అయ్యిందని, మరికొన్ని గ్రామాలలో అభివృద్ధి దశలో ఉన్నాయన్నారు. వచ్చే సంవత్సరానికి మరో 3500 ఇండ్లను ముఖ్యమంత్రి నర్సంపేట నియోజకవర్గానికి కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. బిఆర్ఎస్ నాయకుల అబద్ధపు ప్రచారాలు నమ్మి మరోసారి మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే వచ్చే మూడేళ్లలో ఆయా గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. రోడ్ల నిర్మాణం, ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రైతుల సమస్యలు, మంచినీటి సమస్య, విద్యుత్ సమస్య ఇలాంటి సౌకర్యాలను గుర్తించి దశలవారీగా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఆయనతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు పెండం రామనంద్, మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్, నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, తదితరుల నాయకులు పాల్గొన్నారు.




## శబరిమల యాత్రకు ప్రత్యేక బస్సును సద్వినియోగం చేసుకోవాలి

**నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



నర్సంపేట నుండి శబరిమళ కు ప్రత్యేక బస్సును డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి ఆదివారం రోజున రాజుపేట అయ్యప్ప గురుస్వామి శానబోయిన నరేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు సూపర్ లగ్జరి (36సీట్లు) గల బస్సును శబరిమళ యాత్రను ప్రారంభించారు. నర్సంపేట నుండి మొదటి సారిగా అయ్యప్ప స్వాములకు శబరిమళ యాత్రకు ఆర్టీసీ బస్సును పంపించడం చాలా సంతోషాకరంగా ఉందని ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్,డిపో ఉద్యోగులు సాంబయ్య, రవీందర్, రాంబాబు, మాధవ్, యుదిస్టర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

**దుగ్గొండి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందే విధంగా చూస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపి, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, ఉచిత మందులు, అందేస్తారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుట్టిన శిశువుకు మురిపాలు త్రాగించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోవద్దు అన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారు అన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, సిహెచ్ సలోమి, స్టాఫ్ నర్స్ సబిత, జ్యోతి, సూపర్వైజర్ సంధ్యారాణి, ఏఎన్ఎంలో ప్రభావతి, సునీత, సరిత, ఆశా కార్యకర్తలు రజిత, సునీత, తదితరులు పాల్గొన్నారు.



## కవాతు నిర్వహించిన పోలీసులు

**నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

పోలీసుల కవాతు నర్సంపేట మండలంలో 17 వ తేదీన జరుగు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు, ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛ గా ,ధైర్యంగా వినియోగించుకొనేందుకు మీకు మేమున్నాం అను బరోసా కల్పిస్తూ సోమవారం మండలంలోని కమ్మపల్లి, దాసరిపల్లి, చంద్రయ్యపల్లి, బానోజీపేట, భోజనయక్తండ లో కవాతు నిర్వహించారు. ఇట్టి కవాతు లో నర్సంపేట, దుగ్గొండి సీఐలు రఘుపతి రెడ్డి, సాయి రమణ, ఎస్ఐలు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలకు ముగిసిన ప్రచారపర్వం

**మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం**

**నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గత పది రోజుల నుంచి అధికార ప్రతిపక్ష పార్టీలు పోటాపోటీగా చేపట్టిన ప్రచారం సోమవారం సాయంత్రంతో ముగిసింది. ఇక మూడో విడతలో డివిజన్లోని నాలుగు మండలాల్లో ఎన్నికలు జరగాల్సి ఉండగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండో విడతలో డివిజన్లోని దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో సర్పంచ్ ఎన్నికలు జరగగా దుగ్గొండి లో 34 గ్రామాలకు గాను 22 గ్రామాలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా 12 గ్రామాలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఇక మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సొంత మండలం అయిన నల్లబెల్లి లో మెజార్టీ గ్రామాలను బిఆర్ఎస్ కైవసం చేసుకున్నప్పటికీ కాంగ్రెస్ సైతం తన ఉనికిని చాటుకుంది. ఈ రెండు మండలాల్లో గతంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉండేది గడిచిన అసెంబ్లీ ఎన్నికల నుంచి నేటి సర్పంచ్ ఎన్నికల వరకు పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ బలంగా పుంజుకుందని చెప్పవచ్చు. ఇక మూడో విడతలో నర్సంపేట, ఖానాపురం, నెక్కొండ, చెన్నారావుపేట మండలాల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. సర్పంచ్ ఎన్నికలలో సత్తా చాటేందుకు అధికార పార్టీ తరఫున ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రతిపక్ష పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలు పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. ఆయా మండలాల్లో షెడ్యూల్ ఖరారు చేసుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు విస్తృతంగా ప్రచారాలు నిర్వహించారు. డివిజన్లోని 6 మండలాల్లో 179 గ్రామపంచాయతీలు ఉండగా ఇటీవల నర్సంపేట మున్సిపాలిటీలో 8 గ్రామాలను విలీనం చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఇక ను 171 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఇప్పటికే దుగ్గొండి, నల్లబెల్లి పూర్తికాగా మిగతా నాలుగు మండలాల్లో రేపు ఎన్నికలు జరగాల్సి ఉంది. అధికంగా సర్పంచులను కైవసం చేసుకునేందుకు రెండు పార్టీల నాయకులు చాలెంజ్గా తీసుకొని ప్రచారాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ 179 గ్రామాలకు గాను కేవలం 18 గ్రామాలను మాత్రమే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు. దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం గ్రామాలలో ఆరోగ్యారెంటీల అమలుతోపాటు, ఇందిరమ్మ పాలన ధ్యేయంగా ముందుకు పోతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడం వల్ల ఇప్పటికే దుగ్గొండి మండలంలో కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగింది. నల్లబెల్లి మండలంలో సైతం ఆశించిన స్థానాలను కైవసం చేసుకున్నారు. ఇక మిగిలిన నాలుగు మండలాల్లో సైతం అధికంగా సర్పంచ్లను కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవాలనే లక్ష్యంతో ఎమ్మెల్యేతో పాటు ఆ పార్టీ నాయకులు ఉత్సాహంగా పని చేస్తున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సైతం అధికంగా సర్పంచ్లను గెలుచుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

# నల్లబెల్లి మండలంలో గెలుపొందిన సర్పంచులు

**నల్లబెల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ఆదివారం జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల్లో మండలంలోని 29 గ్రామపంచాయతీలు ఉండగా అన్ని గ్రామాలలో ఎన్నికల సంఘం రెండో విడత ఎన్నికలు నిర్వహించింది. ఈ నేపథ్యంలో నల్లబెల్లి మండలంలోని గెలిచిన 29 మంది సర్పంచ్లు గ్రామాల వారిగా ఈ విధంగా ఉన్నాయి. అరవయ్య పల్లి గ్రామ సర్పంచ్ గా మాలోతు రామ్ లాల్, ఆసరవెల్లి గ్రామ సర్పంచ్ గా కేలోతు రాజ్ కుమార్, బజ్జుతండా జాటోత్ రవి, దస్తగిరి పల్లి పులి రవి, గొల్లపల్లి బాధావత్ మంజుల, గోవిందా పూర్ పాద్య రజిత, కన్నరావుపేట పల్నాటి మూర్తి, మేడపల్లి అర్రం సాంబయ్య, మూడు చెక్కలపల్లి సభావాత్ కవిత, నల్లబెల్లి నాగేల్లి జ్యోతి, నారక్కపేట దండం సంపత్, రాంపూర్ పురం భాస్కర్, రుద్రగూడెం మంద సుమలత, శనిగరం ఊట్కూరి అశోక్, ముచ్చింపుల తండా మచ్చిక రవీందర్, లెంకాలపల్లి కస్తూరి విజయలక్ష్మి,



బుచ్చిరెడ్డిపల్లి భూక్య భద్రమ్మ, ధర్మరావుపల్లి ముష్కి పోషాలు, గుండ్లపహాడ్ కర్దూరి అనిత, కొండాపూర్ అబ్బర బోయిన లలిత, మామిండ్ల వీరయ్య పల్లి ఏడాకుల సరోజన, నాగరాజు పల్లి ఎరుకల లలిత, నందిగామ భూక్య భాస్కర్, రామతీర్థం పొదిల వసంత, రేలకుంట వాంకు టోతు హేమలత, అర్షణ పల్లి సిద్ధ సంతోష్, కొండాయిల్ పల్లి ఎరుకల స్వప్న, ముచ్చింపుల ఇస్తారు శేఖర్ గౌడ్, రంగాపురం ఓరుగంటి మాధురి సర్పంచ్లుగా గెలుపొందారు. వీరికి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గెలుపు పత్రాన్ని అందజేశారు.

-కొత్త సర్పంచ్లకు సవాలుగా మారిన సమస్యలు....

సుమారు రెండున్నర సంవత్సరాలుగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలన గ్రామాలలో కొనసాగింది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో అనేక సమస్యలు తలెత్తాయి. ఇటీవల జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచుల ఎన్నికలతో గత సుమారు రెండున్నర సంవత్సరాలుగా ఉన్నటువంటి సర్పంచులు రెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న సర్పంచ్ పోస్టులు సర్పంచ్ పదవులు భర్తీ కావడంతో నూతన సర్పంచులకు ఇన్నాళ్లుగా ఉన్న గ్రామాలలోని కనీస అవసరాలు అయినా సమస్యలు నూతన సర్పంచులకు సవాలుగా మారాయని స్థానికులు పేర్కొన్నారు. ఏదేమైనాప్పటికీ స్థానిక సంస్థలైన సర్పంచ్ పదవుల ద్వారా గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం కావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్వర్ణోత్సవాలు...

## - నిర్వహణకు ప్రణాళికా సమావేశం



**పాల్వంచ టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**

కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఈ రోజు కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల ప్రాంగణంలో ప్రణాళికా సమావేశం నిర్వహించబడింది. 1975 సంవత్సరంలో ప్రత్యేకంగా గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష యంగా, రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా ఆదర్శవంతమైన గురుకుల విద్యా విధానంతో, అద్భుతమైన అటవీ క్షేత్ర ప్రాంతమైన కిన్నెరసానిలో ఈ పాఠశాల స్థాపించబడింది. పేద, బడుగు, గిరిజన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే దూరదృష్టితో అప్పటి విద్యావేత్తలు ఈ విద్యాసంస్థను ప్రారంభించారు. ఈ గురుకుల పాఠశాల నుంచి ఇప్పటివరకు 40 బ్యాచ్‌ల టెన్త్ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణులై సమాజంలోకి అడుగుపెట్టారు. ఇక్కడ చదువుకున్న గిరిజన విద్యార్థులతో పాటు ఇతర వర్గాల విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, పత్రికారంగ నిపుణులు, స్వయం ఉపాధి వ్యాపారవేత్తలు, వ్యవసాయ రంగంలో స్థిరపడిన రైతులుగా సమాజానికి విశేష సేవలందిస్తున్నారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకొని సమాజ ప్రగతికి దోహదపడుతున్నారు. ఈ చారిత్రాత్మకమైన 50 ఏళ్ల ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ స్వర్ణోత్సవాలకు సుమారు 3000 మంది పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆహ్వానితులు పాల్గొంటారని అంచనా వేస్తూ ఏర్పాట్లపై చర్చించారు. 2026 జనవరి 4వ తేదీ (ఆదివారం) స్వర్ణోత్సవాలను నిర్వహించేందుకు తీర్మానం చేయడంతో పాటు, కార్యక్రమాల నిర్వహణకు వేదికలు, ఏర్పాట్లపై పరిశీలన కూడా చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ స్వర్ణోత్సవాల్లో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యాం కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ జీ. రమేష్, సీనియర్ పూర్వ ఉపాధ్యాయులు ఎన్. చక్రవర్తి , ఎస్.కె. ఖాదర్ , రమేష్ రెడ్డి దారావత్ వెంకన్న, పూర్వ విద్యార్థులు రమేష్ రాథోడ్, పీక్ల, పడిగా సత్యనారాయణ, రవి రాథోడ్, శ్రీనివాస్, కత్తి శ్రీను, మాంజ్యా. కృష్ణ గుగులోత్. రామకృష్ణ, పొడియం వెంకటేశ్వర్లు, రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాంరెడ్డిని కలిసిన పాల్వంచ కాంగ్రెస్ నేతలు


**పాల్వంచ టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**



ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కలిశారు. పాల్వంచ మండలం పరిధిలోని 17 పంచాయతీలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ అయిన ఎంపీ రఘురాంరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్వాల ఆయనకు కాంగ్రెస్ అభ్యర్థుల విజయం విషయాన్ని విశ్లేషించారు. ఈ సందర్భంగా ఎంపీ నేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్వాలతో పాటు మాజీ జెడ్పీ చైర్మన్ బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పెద్దమ్మగుడి చైర్మన్ బాలునేని నాగేశ్వరరావు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వరరావు, డిష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు "చలి కోట్లు" పంపిణీ...

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, ఉల్వనూరు గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ బర్ల లక్ష్మణరావు, పాల్వంచ పట్టణానికి చెందిన జెన్కో ఉద్యోగి రామకృష్ణారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఉలవనూరు గ్రామపంచాయతీ పరిధిలోని" పెద్దకలసఖి అనే గొత్తి కోయల గూడెంలో ఉన్నటువంటి 20 మంది చిన్నారులకు స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ బర్ల లక్ష్మణరావు మాట్లాడుతూ... నిరుపేద చిన్నారులకు చలి నుండి రక్షణ కల్పించుట కొరకు చలికోట్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో బేతం రవి, బేతం ప్రభాకర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంబరాలలో సర్పంచ్ సరిత....

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

చంద్రుగొండ మండలంలో ఆదివారం వెలువడిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రావికంపాడు యువ నాయకుడు భోగిన బోయిన కోటేశ్వరరావు అభ్యర్థి గ్రామపంచాయతీ కాంగ్రెస్ రెబల్ సర్పంచి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన భూక్య సరిత కాంగ్రెస్ నాయకులు. కార్యకర్తలు. మరియు అభిమానులు సోమవారం మేళ తాళాలతో గ్రామ ఊరేగింపులో సందడి చేసినారు తమకు ఓట్లు వేసి గెలిపించిన ఓటర్ మాసిలకు షేక్ హ్యాండ్ ఇస్తూ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రవేట్ ఎలక్ట్రిషన్ సర్పంచ్‌గా రామ్ లక్ష్మణ్

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



చంద్రుగొండ... మండలం సీతాయి గూడెం గ్రామ పంచాయతీ సర్పంచిగా సిపిఐ పార్టీ నుంచి పిట్టల రామ్ లక్ష్మణ్ ఎన్నికయ్యారు. వృత్తిరీత్యా ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ సర్పంచ్ గా గెలిచారు. యువకుడు సామాన్య కుటుంబం నుంచి వచ్చి ప్రజలకు సేవ చేసే దృక్పథంతో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని సంకల్పంతో ఎన్నికలలో నిలిచి గెలిచారు. ఈ సందర్భంగా మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ తరపు సాలువ తో ఘనంగా సత్కరించారు. బాలు గుర్తుపై గెలుపొందినందుకు బాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నజీర్. ట్రెజరర్ ఊటుకూరి కమలాకర్ రావు, గౌరవ సలహాదారు, సి ఐ టి యు మండల ప్రధాన కార్యదర్శి రామడుగు వెంకటాచారి, గౌరవసలహాదారులు ఆసిఫ్, నైముద్దీన్. హబీబ్ ,శంకర్, షఫీ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.




# పొట్టి శ్రీరాములు వర్ధంతి...

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**



ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన త్యాగశీలి రాష్ట్ర సాధకుడు పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆ త్యాగశీలికి ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు చలవాది ప్రకాష్, కుమార్ మాట్లాడుతూ... ఆ రోజున ఆంధ్ర రాష్ట్రం కోసం వారు చేసిన ప్రాణత్యాగం అందులో నుంచి మనం కూడా భాగస్వాములుగా ఉన్నాము అందులో నుండి ఈ రోజున మనం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నాము వారి త్యాగ ఫలితమే ఇరు రాష్ట్రాల ప్రజలు స్వతంత్ర హక్కులతో ప్రత్యేకమైన రాష్ట్రాలగా మనము ఫలితాలు అనుభవిస్తున్నాము ఆ మహనీయుని అడుగుజాడలో అందరూ నడవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ ఆర్యవైశ్య మండల అధ్యక్షులు చలవాది ప్రకాష్, తెలంగాణ స్టేట్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి ్మ, ఆర్యవైశ్య మహాసభ టౌన్ అధ్యక్షులు తాటికొండ సురేష్ ఆర్యవైశ్య మహాసభ టౌన్ సెక్రెటరీ ఉప్పల వెంకటేశ్వర్లు బచ్చు శ్రీనివాస్, వంకదార ఇందిరా రేపాక పద్మజ, గుబ్బ దుర్గా కొప్పరపు వీరబాబు, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, చిల్లంచర్ల గిరిధర్, చుండూరు శ్రీనివాస్, పండ్ల కొట్టు వెంకన్న, ఆర్యవైశ్య పాల్వంచ టౌన్ సభ్యులు, నర్సింగ్ కుమార్, నెమలిపురి ఉపేందర్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలే సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించాయి

## - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలె సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాయని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తలు సర్పంచ్ ఎన్నికల ఇంచార్జ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... మండలంలోని 17 పంచాయితీల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు విజయం సాధించారని అన్నారు. విజయం సాధించిన సర్పంచ్ ల అందరికీ అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచ్ లు ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ సొసైటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందేలా కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఎల్డీఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, డిష్ నాగేశ్వరరావు, సందు ప్రభాకర్, ఇజ్జగాని రవి గౌడ్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, వాసుమల్ల సుందర్రావు, సాంబయ్య, పి వెంకటేశ్వర్లు, బాషబోయిన అశోక్, బండి నాగరాజు, అప్పారావు, షేక్ భాషా, షఫీ, కొత్తపల్లి రవి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముదిగొండ మండలంలో గెలిచిన గ్రామ సర్పంచ్‌లు వీరే

**- 24 పంచాయితీ సర్పంచులు ఎన్నిక**

ముదిగొండ ప్రభాతవార్త:

మండలంలోని ఆదివారం 24 గ్రామ పంచాయతీల జరిగిన ఎన్నికల అధికార కాంగ్రెస్ పార్టీ,సిపిఐ(ఎం) బిఆర్ఎస్ పార్టీలు పోటీ చేయగా 18 గ్రామ పంచాయతీలను అధికార కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకుంది.ఆరు పంచాయతీలలో సిపిఐ(ఎం) విజయం సాధించింది.రెండు పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపొందింది.మండలంలోని వివిధ గ్రామాల్లో గెలిచిన పంచాయతీ సర్పంచ్ల వివరాలు..కట్టకూరు ఉపేందర్,(ముదిగొండ.(సిపిఐ(ఎం).చెరుకుపల్లి జగన్నాథం,(మేడేపల్లి, (కాంగ్రెస్, రెబల్స్) కందుల బాలచందర్, వెంకటాపురం (కాంగ్రెస్).పెరుమాళ్ళపల్లి శ్రీను, గోకినేపల్లి (కాంగ్రెస్),తోట వెంకటేశ్వర్లు, (కట్టకూరు. (కాంగ్రెస్).ఉప్పునూరి నాగమణి, (మాధాపురం. (కాంగ్రెస్).ఎరకల భారతమ్మ,(యడవల్లి,కాంగ్రెస్).గుండాల స్వాతి యడవల్లి లక్ష్మీపురం (సిపిఎం).పసుపులేటి నాసరయ్య, సువర్ణాపురం,(కాంగ్రెస్).ఎండీ సలీమా,న్యూలక్ష్మి మ్రపురం,(బీఆర్ఎస్).పోకల లక్ష్మి మ్ర, ఖానాపురం,(కాంగ్రెస్), పాము స్వర్ణలత, (పండ్రేగుపల్లి,బీఆర్ఎస్).సామినేని రాంబాబు, (చిరుమర్రి, సిపిఐ(ఎం), వడ్డె మాధవరావు, పమ్మి, (కాంగ్రెస్). కోలేటి వెంకటేశ్వర్లు, (మల్లన్నపాలెం, సిపిఐ(ఎం), మేకపోతుల భద్రమ్మ,(అమ్మపేట, సిపిఐ(ఎం) (వనంవారికిష్టాపురం, (కాంగ్రెస్) .లంజపల్లి మమత,(ముత్తారం.కాంగ్రెస్). బాజా కవిత,(వల్లాపురం,సిపిఐ(ఎం)పందిరి అంజయ్య,(కమలాపురం. కాంగ్రెస్). మల్లెల రామారావు, (గంధసిరి,కాంగ్రెస్) తేజావత్ సంధ్యానాయక్, (బాణాపురం కాంగ్రెస్). కోలేటి పావని, (మల్లారం,కాంగ్రెస్). లంకెల కోటిరెడ్డి, (పెద్దమండవ,కాంగ్రెస్). బిచ్చాల బిక్షం, (వల్లభి, కాంగ్రెస్ ఏకగ్రీవం) గెలిచారు. కాగా గోకినేపల్లిలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్గా గెలుచుకోగా ఉపసర్పంచ్ కోసం, ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన నిర్వహించారు.



# ఎర్రుపాలెంలో కాంగ్రెస్‌కు పునర్ వైభవం

**- 20 ఏళ్ల తర్వాత సర్పంచ్ స్థానం కైవసం**

**- శ్రేణుల్లో.. కొత్త ఉత్తేజాన్ని నింపిన చావా పంబి**

**- మండలాన్ని కాంగ్రెస్ కంచుకోటగా మార్చేందుకు కృషి**



ప్రభాతవార్త ఎర్రుపాలెం:

నియోజకవర్గంలో నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎర్రుపాలెం మండలం పూర్తిస్థాయి కాంగ్రెస్ కంచుకోటగా అడుగులు వేస్తోంది. నాలుగోసారి శాసనసభ్యులుగా గెలిచిన మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం పదవిని పొందడం తో రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం కీలక పాత్రను పోషించేదిగా మారింది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆరు గ్యారెంటీ లతోపాటు ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై చేపడుతున్న పనులు రాజకీయ పార్టీల్లో ఉన్న ముఖ్య అనుభవిజ్ఞులైన నాయకులను తామెందుకు భట్టి విక్రమార్కకు తోడై ఆయన అడుగుల్లో అడుగేస్తూ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి తమ వంతు బాధ్యతను పోషించకూడదనుకున్న అనేక మంది నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఇదే క్రమంలో ఎర్రుపాలెం మండలంలో కథ టిఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీ కోసం అశేషంగా బాధ్యతను నిర్వహించిన సీనియర్ నాయకుడు ఎర్రుపాలెం మండల జడ్పిటిసిగా, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్గా పనిచేసిన చావా రామకృష్ణ ఆయన అనుచరునిగా తెలుగుదేశం పార్టీ నుండి టిఆర్ఎస్ వరకు మండలానికి అధ్యక్షులుగా క్రియాశీలక పాత్రను పోషించి బడుగు బలహీన వర్గాల్లో ఒక రకమైన నమ్మకపు నాయకత్వాన్ని నిలిపిన ఈ ద్వయం ఈ ధ్వయం కాంగ్రెస్లో చేరడంతో మండలంలో పార్టీకి ఉన్న బలానికి వీరి రాక తో మండల పరిధిలోని గ్రామ గ్రామాన పార్టీలకు చెందిన అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఎర్రుపాలెం మండలంలో హస్తం పార్టీ హవా కు ఎదురులేకుండా పోయింది. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా చావా రామకృష్ణ నాయకత్వంలో పంబి సాంబశివరావు ఇతర నాయకులు పాత కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అడుగులు వేశారు. సుదీర్ఘకాలం తర్వాత ఎర్రుపాలెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచిగా గెలవడం ఒక అంశం అయితే, పలు గ్రామాల్లో ఏకగ్రీవలతో పాటు మరికొన్ని గ్రామాల్లో అభ్యర్థుల గెలుపుకు వితోతికంగా బాధ్యత వహిస్తూ ఫలితాలను



కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా చేయడం వీరి నాయకత్వ విధానాలకు అనుభవానికి ప్రజల్లో వీరి పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. పాత కొత్త నాయకత్వాల మధ్య కొంత ఆధిపత్య ధోరణులు కొత్తగా పార్టీలో చేరిన నాయకత్వానికి కొంత ప్రతి బంధకంగా మారింది. సామాజిక వర్గాలుగా పాత కొత్త కాంగ్రెస్ నాయకులుగా ఎవరికి వారు విడిపోవడం సమన్వయానికి అవకాశం లేకుండా అభ్యర్థుల ఎంపిక చేపట్టడంతో మండలంలో అత్యధిక గ్రామాలు ఏకగ్రీవం కావలసిన పరిస్థితులకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ప్రత్యర్థులుగా పోటీ పడడం పరోక్షంగా టిఆర్ఎస్ పార్టీకి లాభాన్ని చేకూర్చింది. నామమాత్రపు పోటీ కూడా ఇవ్వలేని పరిస్థితులకు ప్రతిగా టిఆర్ఎస్ అభ్యర్థులు వార్డు సభ్యులుగా పలు గ్రామాల సర్పంచులుగా గెలవడం ఈ అసమన్వయ ఒకరిద్దరుపాత కాంగ్రెస్ నాయకుల ఒంటెద్దు విధానాలకు ప్రతిఫలంగా నిలిచింది. తెలుగుదేశం పార్టీ లో ఆ తర్వాత టిఆర్ఎస్ లో రెండు దశాబ్దాల కాలంగా మండలంలో బలమైన నాయకత్వాన్ని నెలకొల్పిన చావా రామకృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా ఆ పార్టీ విస్తరణకు బలోపేతానికి దోహదపడగా, ఇందుకు పాత కాంగ్రెస్ లోని కొంతమంది నాయకులు వీరి పట్ల ప్రతిపక్ష ధోరణిని అవలంబిస్తుండడం మండలంలో పార్టీకి కొంత నష్టాన్ని చేకూర్చే అవకాశం ఉంది. పాత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పనిచేసిన కార్యకర్తలు నాయకులు భట్టి విక్రమార్క గెలుపులో కీలక భూమికను పోషించినప్పటికీ మారిన రాజకీయ సమీకరణలతో పార్టీలో చేరిన నాయకుల బలాలను కూడా మిళితం చేసుకోవడం ద్వారా నే పార్టీ భవిష్యత్తుకు మేలు జరుగుతుందనేది నాయకులు గుర్తించకపోవడం దీనిని తొలి దశలోనే సమన్వయంపరిచేందుకు అధినాయకత్వం దృష్టిసారించకపోవడం వలన జరగాల్సిన నష్టం పంచాయతీ ఎన్నికల్లో చవిచూడడం జరిగిందనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఒక్క ఎర్రుపాలెం మండలమే కాకుండా నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో పార్టీ కొత్త పాత నాయకుల మధ్య సమన్వయం లేని పరిస్థితి తో తీవ్ర నష్టం జరిగిందనేది సుస్పష్టం. దీనికి తోడు నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో రాజకీయ విశ్లేషణలతో ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రచారం చేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని నాయకులను కార్యకర్తలను గుర్తిస్తూ అడుగులు వేయాల్సిన పరిస్థితి ప్రస్తుతం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అత్యంత ఆవశ్యకం కీలకం. దున్నపోతు ఈనిందంటే దూడను కట్టేయండి అన్న చందంగా కాకుండా కొంతమంది అనామకుల మాయమాటలతో నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును ఆ ప్రజలే ముక్కు నెలకు రాసుకుంటున్నాం అన్న రీతిలో కొనసాగుతున్న విధాన పరిస్థితులను ఇప్పటికైనా అధినాయకులు గుర్తించాల్సిన అవసరం ఉంది.




# కలకోటలో ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ పైడిపల్లి అనితకిషోర్‌కు ఘన సన్మానం

బోనకల్, ప్రభాతవార్త :



మండలంలోని కలకోట గ్రామంలో ఆర్సిఎం చర్చి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పైడిపల్లి అనిత కిషోర్ కి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పెద్దలు ఆమెను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న నూతన సర్పంచ్‌ను చర్చి సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు హర్షాతిరేకాలతో అభినందించారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కలకోట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పైడిపల్లి అనితకిషోర్ ఈ సందర్భంగా తెలిపారు.

# బిఆర్ఎస్ కూటమి ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం..

**- సన్మానించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు**

బోనకల్, ప్రభాతవార్త :



మండలంలోని బిఆర్ఎస్ కూటమి సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లకు మండల కేంద్రంలోని గుండపు లేని సుధాకర్ రావు నివాసంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా బిఆర్ఎస్ కూటమి తరపున గెలిచిన ప్రజాప్రతినిధులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గెలిచిన ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడాలని, ప్రజా సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలియజేశారు. అదేవిధంగా త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో టిఆర్ఎస్ కూటమి సత్తా చాటాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి, ప్రస్తుత బోనకల్ ఉపసర్పంచ్ బానోత్ కొండ, టిఆర్ఎస్ నాయకులు తన్నీరు పుల్లారావు, కొనకంచి నాగరాజు, పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్ మదర్ సాహెబ్, తోటకూర అనంత రాములు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట జన హృదయాలలో "పగడాల" పాగా

**దమ్మపేట రూరల్ ,డిసెంబర్ 15 ప్రభాతవార్త :**

మండల కేంద్రం దమ్మపేటలో పంచాయతీ అభ్యర్థినిగా సీనియర్ కాంగ్రెస్ నేత పగడాల రాంబాబు సతీమణి పగడాల రమాదేవి సంచలన విజయం సాధించారు. దమ్మపేట పంచాయితీ జనరల్ మహిళకు కేటాయించడంతో పగడాల తన సతీమణిని పోటీలో నిలిపి విజయం సాధించడం ద్వారా నాయకుడిగా ఆ పార్టీలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. తన సామాజిక వర్గానికి అందని ద్రాక్షగా మారిన సర్పంచ్ పదవిని సాధించారు. పగడాల రాంబాబు గతంలో దమ్మపేట జడ్పీటీసీగా పోటీ చేసి ఓటమి చెందారు. తన ఓటమి నుంచి గుణ పాఠాలు నేర్చుకుని అంచలంచెలుగా ప్రజల సమస్యలపై దృష్టి సారించి అందరివాడిగా గుర్తింపు పొందారు. గత పంచాయతీ ఎన్నికల్లో కేవలం వార్డు మెంబర్ గా గెలుపొందినప్పటికీ



పంచాయతీలోని అన్ని వార్డుల్లో సమస్యలు పరిష్కరించడం ద్వారా దమ్మపేట పంచాయతీలో పట్టు సాధించారు. పంచాయితీ పదవికి కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు ఆశించినప్పటికీ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తన సన్నిహితుడైన పగడాల రాంబాబు సతీమణి రమాదేవిని బరిలో నిలిపి ఆయన విజయానికి గట్టి కృషి చేశారు. పగడాలతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్



నేత ధారా యుగంధర్ తన సతీమణిని పోటీలో నిలిపి గట్టి సవాలు విసిరారు. అధికార పార్టీ అనుకూలతలు పగడాల చాతుర్యం ఎన్నికల ముందు ప్రచారం చివరిలో తను గెలుపొందితే ఇంటి, నీటి పన్నులు ఐదు సంవత్సరాలు రద్దు చేస్తానన్నారు. వజ్రాయుధం లాంటి ఆయుధాన్ని వదిలి ప్రత్యర్థికి షాక్ ఇచ్చారు. ఇంటి నీటి పన్ను రద్దు చేస్తానన్న హామీ పగడాలను విజయ తీరాలకు నడిపించింది.

# జన స్రవంతి లోనికి స్రవంతి...

- నన్ను సర్పంచిగా ఆశీర్వదించారు.. మీకు అండగా ఉంటాను..
- హరిజనవాడలో అభివాదం చేస్తు చందడి చేస్తున్న సర్పంచ్ స్రవంతి..





**చంద్రుగొండ ప్రభాతవార్త :**

రాష్ట్రంలో గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికలలో భాగంగా మండలంలో ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవ అయినా. బిఆర్ఎస్ పార్టీ మూడు గ్రామపంచాయతీ లు కైవసం చేసుకున్న గ్రా మ పం చా య తీ ల లో రే ప ల్లె వా డ గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ లలో హోరా హోరీగా వస్తున్న ఫలితాలలో టిఆర్ఎస్ సర్పంచి అభ్యర్థిగా స్రవంతి అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో ఆదివారం రాత్రి టీఆర్ఎస్ శ్రేణులు సంబరాలలో మునిగిపోయారు సోమవారం ఉదయమే జన స్రవంతిలోనికి స్రవంతి డిఆర్ఎస్ నాయకుల నడుమ హరిజనవాడలో వారి అభిమానులకు అభివాదం చేస్తూ సందడి చేసినారు టిఆర్ఎస్ వార్డు నెంబర్ రజాక్ ఇంటికి వెళ్లి రజాక్ దంపతుల ఆశీర్వాదం తీసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా నా గెలుపుకు సహకరించిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు సత్తి నాగేశ్వరరావు మారుతి సత్యనారాయణ పుచ్చకాయల నడిపి కృష్ణయ్య తో పాటు నా గెలుపుకు ఆహర్షణలు శ్రమించి నాకు ఓట్లేసి గెలిపించిన నా కార్యకర్తలకు గ్రామపంచాయతీ ప్రజలకు నా కుటుంబం తరఫున ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు అదేవిధంగానా కుటుంబం మీకు ఎప్పుడూ రుణపడి ఉంటుంది అన్నారు ఈ నా విజయం వెనక ఎందరి కష్టం ఉందో నాకు తెలుసు.... గిరిజన బిడ్డనైన నన్ను నమ్మి నాకు ఓట్లు వేసి గెలిపించిన అందరికీ మరో ఒక్కసారి పాదాభి వందనం అన్నారు ఇకపోతే గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే విద్యావంతురాలు సర్పంచిగా ఉంటే అభివృద్ధి



చెందుతుందన్న నమ్మకం మే అధికార పార్టీ అభ్యర్థిపై నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదిచ్చారు అదే స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడు మీకు ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపుతా అన్నారు ఈ నెల 20న ప్రభుత్వం ఎన్నికల్లో గెలిచిన సర్పంచులను ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు మీ అందరికీ తెలిసిన విషయమే ఆ రోజునే రేపల్లెవాడ గ్రామపంచాయతీ సర్పంచిగా పూర్తి బాధ్యతలు స్వీకరించునున్నట్లు ఆమె తెలిపారు సోమవారం గ్రామంలో తమకు ఓట్లు వేసిన ఓటర్ మాసిలకు థాంక్స్ చెప్పే అందుకు టిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో గ్రామంలో కొన్ని వీధుల్లో తిరిగి నా గ్రామ ప్రజలకు అభివాదం చేసే అందుకు గ్రామంలోనికి రావటం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామ వీధుల్లో సర్పంచ్ స్రవంతి వెంట జే జేలుఅంటూ సందడి చేసినారు

# ప్రధాన ఆస్పత్రిలో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

**కొత్తగూడెం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**





సింగరేణి కార్పొరేట్ ప్రధాన ఆసుపత్రిలో నందు 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు - 2025 సందర్భంగా ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ఉద్యోగుల్లో భద్రతా అవగాహన, ఆరోగ్య అప్రమత్తత మరియు ప్రమాదాల నివారణ పట్ల బాధ్యతాభావాన్ని మరింత బలోపేతం చేయడం కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా డిప్యూటీ సీఎంఒ పి. రమేష్ బాబు కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భద్రత అనేది కేవలం నిబంధన మాత్రమే కాకుండా జీవన విధానంగా మారాలని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి పని ప్రదేశంలో భద్రతా నియమాలను కఠినంగా పాటించడంతో పాటు, హెల్మెట్ తదితర భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన ఉద్యోగులే సంస్థకు అతిపెద్ద బలమని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమం అనంతరం తనిఖీ బృందం ద్వారా సింగరేణి ప్రధాన హాస్పిటల్‌ను సమగ్రంగా తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, శుభ్రతా నిర్వహణ మరియు భద్రతా ఏర్పాట్లను సమీక్షి ంచారు. మెయిన్ హాస్పిటల్ నందు ఇన్స్పెక్షన్ నిర్వహించారు మరియు రికార్డ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. తర్వాత డాక్టర్లు మరియు సిబ్బందికి అవగాహనా కార్యక్రమం కూడా కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. కమిటీ సభ్యులు డిజిఎం పి. హరిశంకర్ రావు, మణుగూరు ఏరియా హాస్పిటల్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శేషగిరి రావు, ఏ సి ఎం ఓ (అడ్మిన్) డా. ఉష తదితరులు పాల్గొన్నారు.

# తుది విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**

జిల్లాలో తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జూలూరుపాడు, సుజాతనగర్, లక్షీ ్మదేవిపల్లి, ఇల్లందు, అల్లపల్లి, గుండాల, టేకులపల్లి మండలాల్లో ఎన్నికలు పూర్తిస్థాయిలో, ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మొదటి మరియు రెండవ విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. గత విడతల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తుది విడతలో ఎటువంటి లోపాలకు తావు లేకుండా ఖచ్చితమైన ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేశారు. మంగళవారం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి పంపిణీ జరగనున్న నేపథ్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అల్లపల్లి మండలానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయం, గుండాల మండలానికి టిటిడబ్ల్యుఆర్‌జేసీ బాలుర పాఠశాల, జూలూరుపాడు మండలానికి జెడ్పిహెచ్ఎస్, లక్షీ ్మదేవిపల్లి మండలానికి ప్రశాంత్‌నగర్ జీపీ పరిధిలోని శ్రీరామ చంద్ర డిగ్రీ కాలేజ్ వద్ద, సుజాతనగర్ మండలానికి జిల్లా పరిషత్ హై స్కూల్, సుజాతనగర్ వద్ద, టేకులపల్లి మండలానికి గోల్యా తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ హై స్కూల్, టేకులపల్లి వద్ద, అలాగే ఎల్లందు మండలానికి ఎస్‌సీసీఎల్ హై స్కూల్, ఎల్లందు వద్ద డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రేపు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఓటర్ రిజిస్టర్లు, ఎన్నికల స్టేషనరీ తదితర సామాగ్రిని ఎన్నికల సిబ్బందికి క్రమబద్ధంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి తాగునీరు, భోజనం, విద్యుత్, స్ట్రాంగ్ రూమ్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. సామాగ్రి తరలింపుకు అవసరమైన వాహనాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, ఎటువంటి ఆలస్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఏర్పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఓటరును రిజిస్టర్‌తో సరిపోల్చి ధృవీకరించిన అనంతరమే ఓటు వేయడానికి అనుమతించాలని, దొంగ ఓట్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను తప్పనిసరిగా అమలు చేసి, వీడియో కెమెరాల ద్వారా బ్యాలెట్ బాక్సులను నిరంతరం పర్యవేక్షి ంచేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను కౌంటింగ్ కేంద్రాలకు తరలించేందుకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధంగా ఉంచి, నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం సురక్షి తంగా తరలించాలని ఆదేశించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ పేపర్లను స్ట్రాంగ్ రూమ్లో మాత్రమే భద్రపరచాలని, ఎటువంటి నిరక్ష్యం వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, రెండు వేలకుపైగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించాలని సూచించారు. కౌంటింగ్ హాళ్లలో అవసరమైనన్ని టేబుళ్లు ఏర్పాటు చేసి, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి భోజనం, తాగునీరు, రవాణా తదితర అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తుది విడత పంచాయతీ ఎన్నికలు పూర్తిగా విజయవంతమయ్యేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు.

# వైభవోపేతంగా అయ్యప్ప స్వామి పడిపూజ

## - ఉప్పొంగిన భక్తి సామరస్యం

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త:**



స్వామియే శరణమయ్యప్ప... స్వామి శరణం.. అయ్యప్ప శరణం.. అంటూ అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో చైతన్య నగర్ ప్రాంతమంతా భక్తి పారవశ్యంతో మారుమోగింది. ఖమ్మంలోని బైపాస్ రోడ్డులో ఉన్న చైతన్య నగర్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయానికి హుండాయ్ షోరూం యాజమాన్యం పదునెట్టెంబడి పంచ లోహాలతో కేరళ శిల్పులతో తయారు చేయించిన సుమారు రూ. 8.50 లక్షల విలువ చేసే వెండి తొడుగును ఆలయం చైర్మన్ మేకల హనుమంతరావు సమక్షంలో ఆలయానికి అంకితమిచ్చారు. తొలి



పడిపూజను గురు స్వామి దేవ భక్తుని కిషోర్ బాబు విజయ దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వాముల భక్తి పాటలు, శరణు ఘోషల నడుమ ఆ ప్రాంతమంతా భక్తి సామరస్యంతో వెల్లి విరిసింది. అనంతరం ఆలయంలో గణపతి హోమం, గుడిసేవ, అభిషేకం, సాయంత్రం పుష్పాభిషేకం, కనకాభిషేకం చేశారు. మధ్యాహ్నం సుమారు 600 మంది స్వాములకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గురు స్వాములు అట్లూరి మధు, పుల్లం రాజు , సరిపుడి నాగేశ్వరరావు, ఆలస్యం నారాయణరావు, జంగా నవీన్, వేల్పుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు తుది దశ ఎన్నికలు

## - మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం
## - పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు
## - పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
## - ఊరేగింపులు.. ర్యాలీలు.. సభలు సమావేశాలు నిషేధం

**ఖమ్మం డిసెంబర్ 15 ప్రభాతవార్త:**

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. రేపు జరగనున్న పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. మొదటి విడత రెండవ విడత ఎన్నికలలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. ఎక్కడ కూడా అల్లర్లు హింసకు తావు లేకుండా సజావుగా సాగడంతో అధికార యంత్రాంగం ఊపిరి బిల్చుకుంది. రేపు జరగనున్న చివరి దశ ఎన్నికలు కూడా విజయవంతంగా ముగించేందుకు ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని అధికారులు ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు. తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం లో ఓటు వేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు విజ్ఞప్తులు చేశారు. మూడో విడతలో ఏడు మండలాల పరిధిలో 168 గ్రామాలకు, 1372 వార్డులకు పోలింగ్ జరగనుంది. జిల్లాలో ఈ నెల 17న నిర్వహించనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాల పరిధిలో ఉన్న 191 గ్రామ పంచాయతీలు, 1742 వార్డులకు ఎన్నికలు నిర్వహణకు సిద్ధమయ్యారు. మూడవ విడతలో ఒక జీపి, 9 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదని, 22 గ్రామ పంచాయతీలు, 361 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. మిగిలిన 168 గ్రామ పంచాయతీ లకు మొత్తం 485 మంది, 1372 వార్డులకు మొత్తం 3369 మంది అభ్యర్థులు పోటీ లో ఉన్నారు. 2091 బ్యాలెట్ బాక్సులు, 2092 పోలింగ్ అధికారులు, 2637 మంది ఓపిఒ లను సిద్ధం చేశారు. మూడవ విడతలో 31 లొకేషన్స్ లోని 318 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు , అక్కడ సిసి కెమేరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు చేశారు. మూడవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 44 వేల 283 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నారు. ఇందులో లక్షా 18 వేల 900 మంది పురుష, లక్షా 25 వేల 380 మంది మహిళా, 3 గురు ఇతరులు ఉన్నారు. రేపు జరిగే ఎన్నికలలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఎటువంటి గొడవలకు వెళ్లకుండా తమ కుటుంబ సభ్యులతో యధావిధిగా గడిపి భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# శ్రీ చైతన్య స్కూల్లో సీబీఎస్ఈ వర్క్ షాప్

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 15, ప్రభాతవార్త:**



శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ స్కూల్ సీబీఎస్ఈ ఖమ్మం లో రిసోర్స్ పర్సన్స్ చే అట్టహాసంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 మీద వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. వర్క్ షాప్ లో భాగంగా ఎన్ ఈ పి 2020 లో ఉన్న పూర్తి విషయాలను క్షుణ్ణంగా వివరించి, స్కూల్ ని రోజు వారిగా ఎలా నిర్వహించాలి, రాబోయే తరాలకు అనుగుణంగా స్కూల్ ని ఎలా రూపొందించుకోవాలి అనే అంశంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సీబీఎస్ఈ రిసోర్స్ పర్సన్స్ పూర్ణాదేవి శ్రీవత్సవ ప్రిన్సిపల్ జి హై స్కూల్, హైదరాబాద్ సిద్ధయ్య జడ్చర్ల నుండి పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య యాజమాన్యం , మల్లంపాటి శ్రీవిద్య మల్లంపాటి శ్రీధర్ పాల్గొన్నారు అదే విధంగా శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ నాగప్రవీణ, అకాడమిక్ డీన్, ఇంచార్జ్ లు, విభాగాధిపతులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# తుంబూరులో కాంగ్రెస్, రెబల్, సర్పంచ్ అభ్యర్థులు పోట పోటీ ర్యాలీ..

## - గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు...
## - రంగ ప్రవేశం చేసిన పోలీసులు...

**సత్తుపల్లి డిసెంబరు 15 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండల పరిధిలోని తుంబూరు గ్రామపంచాయతీలోని అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చీకటి చిట్టి రావు, కాంగ్రెస్ రెబల్ సర్పంచ్ అభ్యర్థి కుసం పూడి వీరబాబు లు ఎవరికి వారు పోటాపోటీగా బుధవారంభారీ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ ఎన్నికలు 17న జరుగుతుండటంతో ప్రచార సమయం బుధవారం సాయంత్రం తో ముగుస్తున్నట్టంతో రోడ్ షో కి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రోడ్ షో కి రావడంతో ఆ పార్టీకి చెందినవారు పెద్ద ఎత్తున ప్రజల్ని సమీకరించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే రోడ్ షో అనంతరం కాంగ్రెస్ రెబల్ సర్పంచ్ అభ్యర్థి కుసం పూడి వీరబాబు తన అనుచరులతో ఎదురుగా భారీ ర్యాలీతో రావడంతో ఇరు వర్గాల వారు ఒకే చోట రావటంతో ఆ ప్రాంతం ఉద్రిక్త ఉత్కంఠ పరిస్థితి నెలకొంది. ఒక దశలో ఇరువర్గాల వారు నినాదాలు చేయటంతో ఘర్షణ వాతావరణం నెలకొట్టడంతో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి సూచన మేరకు ఎస్సై వీరప్రసాద్ తన సిబ్బందితో హుటా హుటిన వచ్చి ఇరువర్గాల వారి ర్యాలీలను సమర్థవంతంగా ఎవరికి ఇబ్బంది లేకుండా మళ్ళించారు. అయినప్పటికీ ఈ గ్రామంలో ఈ రెండు వర్గాల మధ్య ఏ సమయంలో ఘర్షణ లు జరుగుతుయోనని సామాన్య ప్రజానీకంలో ఆందోళన నెలకొంది. అధికార కాంగ్రెస్ పార్టీలోనే పోటీ నెలకొనడంతో ఇరువర్గాల వ్యక్తులకు బిఆర్ఎస్ పార్టీలోని కొందరు రెండు వైపులా మద్దతు ఇవ్వడంతో ఇక్కడ ఇరువార్గాలు ప్రచార జోరు నువ్వా నేనా అన్నట్టుగా సాగింది. ఏది ఏమైనప్పటికీ ఈ రెండు వర్గాలకు చెందిన బలమైన వ్యక్తులు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడం వల్ల ఏ సమయంలో ఏమి జరుగుతుందోనని సామాన్య ప్రజానీకంలో అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. తుంబూరు గ్రామంలో ఒకే పార్టీలోని ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మధ్య జరుగుతున్న ఎన్నికల విషయంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త ఉత్కంఠ పరిస్థితులు విషయం గురించి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి దృష్టికి బుధవారం ప్రభాతవార్త తీసుకెళ్లగా అక్కడ ఎలాంటి అల్లర్లు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తాను పెట్రోలింగ్ చేసి వచ్చానని ఆయన తెలిపారు.




# పసుపులేటి నాసరయ్యా అభినందించిన శెట్టి

**ఖమ్మం అర్బన్,డిసెంబర్15(ప్రభాతవార్త) :**



సర్పంచ్ ఎన్నికలు రెండో విడత భాగంగా జరిగిన ముదిగొండ మండలం సువర్ణాపురం గ్రామ సర్పంచ్ గా నాసరయ్యకు పట్టం కట్టిన గ్రామ ప్రజలకు కాంగ్రెస్ నాయకుడు శెట్టి రంగారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి వెళ్లి నూతన సర్పంచిగా గెలిచిన పసుపులేటి నాసరయ్యకు చిరు సత్కారము చేసి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా శెట్టి రంగారావు మాట్లాడుతూ సిపిఎమ్ సపోర్ట్ తో గ్రామ ప్రజలందరు అందరితో కలిసి మెలిసి వుండే పసుపులేటి నాసరయ్యకు మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించడం అభినందనీయం అన్నారు. గ్రామాన్ని అంటి పెట్టుకొని పని చేస్తున్న పసుపులేటి దేవేందర్ తన అన్న విజయానికి అహర్నిశలు కష్టపడి మంచి ఫలితాన్ని అందిచాడని మంచి పరిపాలనతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సముద్రాలు శ్రీనివాసరావు, నాంపల్లి శంకరయ్య, నరసింహారావు తదితరులు.

# ఆర్యవైశ్య మహిళలు అన్ని రంగాలలో ఎదగాలి

## - కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు

**ఖమ్మం గాంధీ చౌక్, డిసెంబర్ 15 (ప్రభాతవార్త) :**

ఆర్యవైశ్య మహిళలు అన్ని రంగాలలో రాణించాలని 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్రావు అన్నారు. ఆదివారం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ శ్రీ కొత్త వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఇద్దరు ఆర్యవైశ్య మహిళలకు సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ స్కీం కింద 50 వేల రూపాయలు చొప్పున రుణం మంజూరు చేసి చెక్కులు అందజేశారు. కోడూరు సాయి,ధన్నారపు వాసవి లకు వాసవి క్లబ్ ఖమ్మం అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్ రావు సిఫార్సు మేరకు ఈ లోన్లు శాంక్షన్ చేయడం జరిగింది. కాగా ఆదివారం గవర్నర్ ఆఫీసులో చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్రావు వాసవి క్లబ్ సెక్రటరీ వెచ్చా కృష్ణమోహన్ ట్రెజరర్ పసుమర్తి శ్రీనివాసరావు ఇంటర్నేషనల్ ట్రెజరర్ గుంటుపల్లి దివాకర్ గుప్తా, బచ్చు మురళీకృష్ణ,ఆకుల సతీష్, ఆత్మకూరు వెంకట రామారావు, వెచ్చ హరిబాబు,గరినే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హోదా కాదు..బాధ్యత..సర్పంచ్ గ్రామ ప్రథమ పౌరుడు

**.గ్రామ అభివృద్ధికి కంకణ బద్ధుడై ఉండాలి.**

**వచ్చే నిధులతో అన్ని వార్డులకు సమాన అభివృద్ధి.**

**అదనపు నిధుల కోసం కృషి చేయాలి.**

**సెటిల్ మెంట్ లు.. భూదందాలతో పదవికి మచ్చ తేవద్దు.**

**సర్పంచ్ విధులు..కర్తవ్యాలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.**

ఏన్కూరు, , ప్రభాత వార్త

:సర్పంచ్ సాబ్..పేరులోనే కాదు..పదవికి సైతం ఆ పవర్ ఉంటుంది.అందుకే ఆ పదవి కోసం పోటీ పోటీ నెలకొంటుంది.ఎంతకైనా ఖర్చు చేసేందుకు సిద్ధ ప డుతుంటారు.మొన్నటి వరకు జరిగిన తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో..బరిలో నిలిచి గెలిచినవారు సంతోషంగా ఎగిరిగంతేయగా..ఓడిన వారు నిరాశ చెందారు. కాగా గెలుపొందిన సర్పంచ్లు..ఐదేళ్లపాటు గ్రామాభివృద్ధికి పాటు పడాల్సి ఉంటుంది.వరిపాలన..అభివృద్ధి..ఆర్థిక నియంత్రణ..పరిశు భ్రత..పన్నుల సేకరణ..గ్రామసభ..అత్యవసర పరిస్థితుల్లో నిర్ణయాలు తీసు కునే హక్కు..స్వేచ్ఛ ఉంటాయి.ఊరి అభివృద్ధికి ఏయ్యే నిధులు ఎంతెంత వ స్తుంటాయి..? ఇంకా ఎక్కడి నుంచి రాబట్టుకోవాలి..? అనే విషయాలపై కొత్త గా ఎన్నికైన సర్పంచులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.పదవి అంటే.. హోదా కాదు.ఒక బాధ్యతగా నిర్వర్తించాల్సి ఉంటుంది.సర్పంచ్ చేపట్టే విధు లు..కర్తవ్యాలపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం. సర్పంచ్ అంటే.. గ్రామ ప్రథమ పౌరుడు :సర్పంచ్ అంటే కేవలం ఐదేళ్లపాటు పదవిలో ఉండే వ్యక్తి కాదు..గ్రామ ప్రథమ పౌరుడు..గ్రామ భవిష్యత్తులకు బాటలు వేసే మార్గ నిర్దేశకుడు.దేశానికి ప్రథ మ పౌరుడిగా..రాష్ట్రపతి ఎలా అయితే వ్యవహరిస్తారో..అలా గ్రామానికి స ర్పంచ్ ప్రథమ పౌరుడు.గ్రామపంచాయతీ సర్పంచ్..గ్రామానికి ప్రథమ పౌరు డు.ఊరి అభిఅభివృద్దే ప్రధాన కర్తవ్యంగా..పనిచేయాల్సి ఉంటుంది.ఇందు కోసం ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టుకోవడంతోపాటు వచ్చిన నిధులతో గ్రామంలో ఉన్న అన్ని వార్డులను సమానంగా



అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉంటుంది.నిధుల సమీకరణ..వచ్చే నిధులతో అవసరం..అత్యవసరం పను లు గుర్తిస్తూ పల్లెల్లో సౌకర్యాలు మెరుగుపరచడమే లక్ష్యంగా పనులు చేపట్టా ల్సి ఉంటుంది.ఇందుకోసం నూతన పంచాయతీరాజ్ చట్టం 2018లో ప్రత్యే కంగా పొందు పరిచారు.సర్పంచ్ విధులు..బాధ్యతలు..ప్రతి నెలలో వచ్చే మొదటి సోమవారం వార్డు సభ్యులతో కలిసి పాలక వర్గం సమావేశం నిర్వహించాల్సి ఉంటుంది.గ్రామానికి మంజూరయ్యే నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలు రూపొందించు కొని వాటిని మెజార్టీ సభ్యుల అంగీకారంతో ఆమోదం తెలుపుకొని..పనులు చేయాల్సి ఉంటుంది.పథకాల అమలు..పనులు గుర్తింపు తదితరాలపై గ్రామ సభలు సైతం సర్పంచ్ అధ్యక్షతన రెండు నెలలుకోసారి నిర్వహించాలి.ప్రభు త్వ పథకాలు..గ్రామ అభివృద్ధి పనులు..ఆదాయ వ్యయాల వివరాలను ప్రజ ల ముందు ఉంచి.. పారదర్శకంగా వ్యవహరించాలి.గ్రామ సబే అసలైన ప్రజా వేదిక.వీటి తోపాటు పరిశుభ్రత పనులు..వీధిదీపాలు..విద్యుత్ లైన్లు..నీటి స రఫరా సరిగా జరుగుతుందా..లేదా చూడాల్సి ఉంటుంది.ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామంలోని అర్హులందరికీ అందేలా కృషి చేయాల్సి ఉంటుంది.వ్య వసాయానికి అవసరమైన నీరు..విద్యుత్తు విత్తనాలు అందేలా చూడడం.. గ్రామంలోని చెరువులు..అడవులు వంటి సహజ వనరులను కాపాడుకోవడం కూడా సర్పంచ్ కీలక బాధ్యతలే..వీటితోపాటు గ్రామానికి చెందిన రికార్డులు చూడడంతో పాటు పంచాయతీ పరిధిలో ఏ అధికారి నుంచైనా..ఏసమాచా రాన్నినైనా తెలుసుకునే అధికారం ఉంటుంది.వీటితో పాటు పన్నులు వసూ లు చేపట్టడం..వార్షిక ఖాతాలను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఆడిట్ నిర్వహించాల్సి ఉంటుంది. గ్రామానికి వచ్చే నిధులు..గ్రాంట్ లు..గ్రామానికి ప్రధానముగా కేంద్రం నుంచి15వ ఆర్థిక సంఘం నిధులు వస్తుంటా యి.వీటికి సమానంగా ఆర్థిక సంఘం నుంచి సైతం నిధులు విడుదల చేయా ల్సి ఉంటుంది. గ్రామ జనాభా ఆధారంగా..ఒక్కొక్క వ్యక్తికి రూ.400600 లెక్కల చొప్పున నిధులు వస్తుంటాయి.జనాభాతో పాటు గ్రామ పరిశుభ్రత..ప థకాల అమలు..స్వయం సమృద్ధి ఆధారంగా..మరింత ఎక్కువ నిధులు వి డుదల అయ్యే ఏ అవకాశం ఉంటుంది.వీటికి తోడు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం కింద సైతం నిధులు వస్తుంటాయి.గ్రామంలో ఎంత మేరా పనులు చేపడితే వాటికి అదనంగా 40 శాతం నిధులు గ్రామాభివృద్ధికి విడుదలవుతుంటాయి.వీటితోపాటు గ్రాంట్ లు అదనం..కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల నుంచి వచ్చే విధులతోపాటు జీపీలు నేరుగా పన్నుల వసూలు..నీటి పన్నుల వసూలు తోపాటు సొంత ఆదాయము సమకూరనుండి.సర్పంచ్ రాజీనామా..తొలగింపు.సర్పంచ్ కు బాధ్యతలున్నట్లయితే..విస్మరిస్తే తొలగించే అవకాశాలు సైతం పంచాయతీరాజ్ చట్టంలో పొందుపరిచారు.సర్పంచ్ అవినీతి..అధికార..దుర్వినియోగానికి పాల్పడితే జిల్లా కలెక్టర్ సర్పంచ్ ను పదవి నుంచి తొలగించ వచ్చు. గ్రామసభలు ఏడాదిలో కనీసం రెండుసార్లు నిర్వహించకున్నా..జీ పీ ఆడిట్ పూర్తి చేయకున్నా..సైతం పదవి కోల్పోతాడు.ఒకవేళ రాజీనామా చే యాల్సి వస్తే..ముందుగా గ్రామ పంచాయతీకి నోటీసు ఇవ్వాలి.

## రేపే తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలు

**- వివరాలను ప్రకటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో మొత్తం 156 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, జూలూరుపాడు గ్రామపంచాయతీకి సంబంధించిన కోర్టు కేసు పెండింగ్‌లో ఉన్న కారణంగా ఆ గ్రామపంచాయతీకి ఎన్నికల నోటిఫికేషన్ ఇంకా వెలువడలేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో, మొత్తం సర్పంచ్ స్థానాలలో 10 స్థానాలు ఏకగ్రీవంగా ఖరారైపోయాయని, మిగిలిన 145 సర్పంచ్ స్థానాలకు ఈ నెల 17వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. తుది విడతలో మొత్తం 1,330 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, వాటిలో 256 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా నిర్ణయించబడ్డాయి. ఆళ్లపల్లి మండలం అడవి రామవరం గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డు స్థానానికి నామినేషన్ తిరస్కరించబడినందున అభ్యర్థులు లేని కారణంగా, మూడవ వార్డు మరియు ఇల్లందు మండలం బోయ తండా ఆరో వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 1,071 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. తుది విడతలో 1,75,074 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించనున్నారు. ఇందులో 85,712 మంది పురుషులు, 89,359 మంది మహిళలు, 3 మంది ఇతరులు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 1,258 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత, పారదర్శక మరియు నిష్పక్షపాత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయి. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడమే కాకుండా, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. కలెక్టర్ ఓటర్లందరినీ తమ ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా చొరవ చూపాలి

**- కోచింగ్ పుస్తకాలను కొనుగోలు చేయడానికి రూ.45 వేల చెక్కు అందజేత**

**- ఐటిడిఏ పిఓ బి. రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన విద్యార్థులు చదువుతోపాటు కాంపిటేటివ్ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా సంబంధిత ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్ లు చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్లో ఖమ్మం గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులకు గ్రూప్స్ మెయిన్స్ సంబంధించిన కోచింగ్ పుస్తకాలను



కొనుగోలు చేయడానికి 45 వేల రూపాయల చెక్కును అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల ఖమ్మంలోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలను సందర్శించినప్పుడు కళాశాల విద్యార్థులు ఐఐటి జెఈఈ, నీట్, క్లాట్ మరియు హోటల్ మేనేజ్‌మెంట్ ప్రవేశ పరీక్షలతో సహా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి రిఫరెన్స్ పుస్తకాల కోసం అభ్యర్థించారని అన్నారు. పోటీపరీక్షలకే కాకుండా, విద్యార్థులలో నైపుణ్యాలు, ప్రతిభా పాటవాలు, వివిధ రకాల పెయింటింగ్ చిత్రాలలో నైపుణ్యం తెచ్చుకునేలా అవగాహన కల్పించి క్రమశిక్షణతో కూడిన అధ్యయన పద్ధతులను అవలంబించేలా సంబంధిత లెక్చరర్లు వారిలో స్ఫూర్తి నింపుతూ ఉండాలని అలాగే కెరీర్ గైడెన్స్ కు సంబంధించిన అంశాలు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను పిలిపించి వారి చేత విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకోవాలని, అలాగే విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు విద్యార్థులు వారి విద్యా మరియు కెరీర్ లక్ష్యాలలో రాణించడానికి అవసరమైన మద్దతును ప్రిన్సిపాల్ లెక్చరర్లు అందిస్తున్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రజిని తదితరులు పాల్గొన్నారు.




## పొదేంను కలిసిన నూతన సర్పంచులు

అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 15:



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య ఆధ్వర్యంలో అశ్వాపురం మండలంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మల్లెలమడుగు,సీతారామపురం పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందిన మచ్చ నరసింహారావు, సబ్కా పిచ్చయ్య లు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే,అటవీశాఖ డెవలప్మెంట్ చైర్మన్ పొదేం వీరయ్యను భద్రాచలం లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని సన్మానించి కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న వారికి అన్యాయం చెయ్యదని,పార్టీని నమ్మినవారిని గుర్తించి పదవులు ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని అన్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ నాయకత్వం ను మరియు మల్లెలమడుగు కాంగ్రెస్ పార్టీ నాయకులను అభినందించారు.రానున్న ఎంపిటిసి ఎన్నికల్లో కూడా ఇదే జోష్ తో ఎక్కువ సీట్లను గెలుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూము పెద్ద రాఘవులు,ఆవుల రవి,బేతం రామకృష్ణ,బచ్చు వెంకటరమణ, మానాది వెంకన్న,మానాది సైదులు, పద్దం నరసింహారావు,గొడ్ల నాగేశ్వరావు,కుంజ భాస్కర్, వేముల వెంకటేష్,వంగూరి మధు,వార్డు సభ్యులు కోరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకి నివాళి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 15:



అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని మణుగూరు వాసవి క్లబ్, వనితా వైభవం అధ్యకులు శ్యామ్, అంజలి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తొ లుత ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు దోసపాటి నాగేశ్వరరావు , వాసవీ క్లబ్ ప్రతినిధులు కడవెండి విశ్వనాథ,బండారు నరసింహ రావు,చిటూరు శేషు బాబు , మోహన్ రావు, స్వరాజ్యం, ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**-పోలీస్ సిబ్బందికి ఎస్పీ సంకీర్త్ దిశా నిర్దేశం**

**-ఎన్నికల సన్నద్ధత, మేడిగడ్డ బ్యారేజీ పరిశీలన**

మహదేవపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఎన్నికల విధుల గురించి మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు, తగిన సూచనలు చేశారు. సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా, విధులు నిర్వహించాలని అన్నారు. అలాగే మేడిగడ్డ బ్యారేజ్‌ని కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ, మహదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్, ఎస్సై-2 సాయి శశాంక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గెలుపు బాటలో సర్పంచ్ అభ్యర్థి జగదీశ్వర్ రెడ్డి

**-ఫుట్‌బాల్ గుర్తుతో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి బాల్నే**

**-గ్రామంలో ప్రజలు, మహిళలతో భారీ ర్యాలీ**

**-ర్యాలీకి ప్రజలలో అపూర్వ స్పందన**

కాటారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ మూడవ దశ ఎన్నికల పోరులో ముఖ్యంగా 'ఫుట్‌బాల్' గుర్తుతో పోటీ



చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బాల్నే జగదీశ్వర్ రెడ్డి గెలుపు బాటలో దూసుకుపోతున్నారు. సోమవారం ప్రచారం చివరి రోజులో భాగంగా చిదినేపల్లి గ్రామ పంచాయతీ మొత్తం సుమారు 600మందితో



కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహణతో ప్రజలు, మహిళలు, యువతలో అపూర్వ స్పందన లభించింది. సర్పంచ్ అభ్యర్థి జగదీశ్వర్ రెడ్డి ప్రచారం తారాస్థాయికి చేరింది. గెలుపు ధీమాతో ఉన్న సర్పంచ్ అభ్యర్థి సోమవారం ఉదయం తన మద్దతుదారులు, గ్రామస్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది ఓటర్లు స్వచ్ఛందంగా పాల్గొని అభ్యర్థికి తమ మద్దతు తెలిపారు. మేళతాళాలు, నినాదాల మధ్య సాగిన ప్రచారంలో, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అభ్యర్థి హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా తనను గెలిపించాలని కోరుతూ, అభ్యర్థి ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. సర్పంచ్ ఎన్నికలు పార్టీ గుర్తులు లేకుండా జరుగుతున్నప్పటికీ ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బాల్నే జగదీశ్వర్ రెడ్డిని అభ్యర్థులను రంగంలోకి దింపాయి. అయితే ఫుట్‌బాల్ గుర్తుతో పోటీ చేస్తున్న అభ్యర్థి బాల్నే జగదీశ్వర్ రెడ్డి అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తుంది. ఈసందర్భంగా సర్పంచ్ అభ్యర్థి బాల్నే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..తన గుర్తు 'ఫుట్‌బాల్' ఇప్పటికే ప్రజల్లోకి బలంగా వెళ్లిందని, ప్రజలు 'ఫుట్‌బాల్' గుర్తుకు ఓటు వేసి ఆదరిస్తారని, అత్యధికంగా మెజారిటీ ఓటర్లు తనకే ఓటు వేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో చిదినేపల్లి గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మీ**

కాటారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

కాటారం ఎంపిడివో కార్యాలయంను సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మీ సందర్శించి ఎలక్షన్‌కు సంబంధించిన ఏర్పాట్లు



గురించి, కౌంటింగ్ ఏర్పాట్ల గురించి తగు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ వద్ద కూడా పరిశీలించారు. ఎలక్షన్‌లో ఎటువంటి సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిడివో అద్దూరి బాబు, యంపివో పిల్లి వీరస్వామి, ఆర్ఓలు, యంపిడివో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాకీకార్డుపై కాంగ్రెస్సోళ్లను నిలదీయాలే

**-ప్రజల పక్షాన పోరాటం చేసేది బీఆర్ఎస్ సర్పంచ్‌లే**

**-కేదారి గీత గెలుపుతోనే మహదేవ్‌పూర్ అభివృద్ధి సాధ్యం**

**-40ఏండ్లు ఓట్లేస్తే మన గురించి ఆలోచన చేయని ఎమ్మెల్యే శ్రీధర్**

**-కాంగ్రెస్‌ను గుడ్డిగా నమ్మితే మోసపోయి గోసపడక తప్పదు**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మహదేవపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఆనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అనేక పథకాలు ఇస్తామంటూ ఇచ్చిన బాకీ కార్డులపై సర్పంచ్ ఎన్నికల్లో వచ్చే కాంగ్రెస్సోళ్లను నిలదీయాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మహదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కేదారి గీత ఎన్నికల ప్రచారంలో భాగంగా



సోమవారం మహదేవపూర్ మండలంలో ఆయన పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అనేక గ్రామాల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులకే పట్టం కట్టారని, కొన్ని చోట్ల ఒకటి రెండు ఓట్ల తేడాతో ఓడిపోయారని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం వృధా చేసిందని, రాబోయే రోజుల్లో ప్రజలపక్షాన నిలబడి పోరాటం చేసేది బీఆర్ఎస్ సర్పంచ్‌లేననే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. మహదేవపూర్ గ్రామ అభివృద్ధి కేవలం గీత తోనే సాధ్యమని, సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తి కల్గిన గీతకి ఈ ప్రాంత అభివృద్ధిపై ఎంతో పట్టుదల ఉందన్నారు. ఆమె సర్పంచ్ అయితే ఎవరితో పని ఉండదని, మహిళలు సర్పంచ్‌లు అయితే వారి కుటుంబ సభ్యులే ఎక్కువగా రాజకీయాలు చేస్తుంటారని, కానీ గీత మాత్రం అలా కాదని, ఒక కార్యాచరణతో ముందుకు వచ్చిందని ఆయన వివరించారు. చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లోని పలిమెల మండల బిడ్డలు ప్రభుత్వం, డబ్బులు పంపిణీ చేసినా, పోరాటం చేసి ప్రజలపక్షాన నిలబడ్డారని, ఒకటి రెండు ఓట్ల తేడాతో ఓడారని ఆయన కొనియాడారు. మరికొన్ని చోట్ల వందల ఓట్ల మెజార్టీ వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా తట్టెడు మట్టి పోయలేదని, అనేక పథకాలు అమలు చేయలేదన్నారు. మనం ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యే ఈనాడు మంత్రిగా ఉండి అనేక పనులు చేయడం ఆయన చేతుల్లో ఉన్నా కనీసం చేయడం లేదన్నారు. సహజ వనరులు ఉన్నా ఈ ప్రాంతానికి ఒక ఫ్యాక్టరీ తీసుకురావాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించాలనే ఆలోచన చేయడం లేదని, ప్రజ ఓట్లతో 40ఏండ్లుగా గెలుస్తున్నా మన ఆకలి, కష్టాల గురించి బాగోగుల గురించి ఆలోచన చేయడం లేదని విమర్శించారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఇద్దరు అభ్యర్థులను పెట్టి కొట్లాట పెట్టిస్తున్నాడని ఆరోపించారు. ప్రతిసారి కాంగ్రెస్సోళ్ల మాటలు గుడ్డిగా నమ్మిపోతున్నామని, మళ్లీ నమ్మి మోసపోయి గోసపడవద్దని, ప్రజాస్వామ్యం బతికి ఉండాలంటే గొప్పగా ఆలోచన చేయాలన్నారు. చైతన్యవంతులైన గీత గెలుపుతో మహదేవపూర్‌కు మంచిరోజులు వస్తాయని, ప్రజల పక్షాన నిలబడి పోరాడే సత్తా ఉందన్నారు. కోట రాజబాపు సర్పంచ్‌గా ఉన్న సమయంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నానని, అయినా ఇక్కడ అభివృద్ధి చేశానని అన్నారు. చౌకిదారు చౌరస్తా, బస్టాండ్‌లను అభివృద్ధి చేశానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మా సారు గెలిస్తే పథకాలు వస్తాయని కాంగ్రెస్సోళ్లు చెప్పారని, కానీ మానిఫెస్టో రాసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఒక్కటి అమలు చేయకుండా నలుబై ఏండ్లు ఇక్కడి ప్రజలను రెండేళ్లగా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు. మానిఫెస్టోలో ప్రకటించిన పథకాలతో ఓ ఆడబిడ్డకు అరువై వేలు, వికలాంగుడికి రూ.48వేలు, ఓ అవ్వకు రూ.48వేలు, విద్యార్థులకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి ల లబ్దిదారులకు తులం బంగారం బాకీ ఉన్నారని ఆయన గుర్తు చేశారు. రైతులకు బోనస్ పేరుతో మోసం చేశారని, ఇప్పటికి బోనస్ ఇవ్వడం లేదని, కౌలు రైతులు, ఆటోవాళ్లకు రూ.12వేలు ఇయ్యలేదన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరిని మానిఫెస్టో పేరుతో మోసం చేశారని, బాకీ కార్డును నిలదీయాలంటే బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలన్నారు. చిన్న కాళేశ్వరం కాలువలు వద్దని రైతులు మొరపెట్టుకుంటే ఆనాడు భూములు ఎట్లా తీసుకుంటరని మాట్లాడిన ఎమ్మెల్యే మళ్లీ ఈనాడు ఖచ్చితంగా భూములు తీసుకోవాలంటున్నాడని, కమీషన్ల కోసం ఆనాడు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు మొదలు పెట్టి రోడ్లపైనే పైపులు వదిలేశారని, మళ్లీ కమీషన్ల కోసం చిన్న కాళేశ్వరం మొదలు పెట్టిండ్లని ఆయన ఆరోపించారు. మళ్లీ అధికారం ఇస్తే భూములు గుంజుకుని పైపులైన్‌లు వేస్తారని, అలా జరుగకూడదంటే వీరనారిలా గళం విప్పే గీతని సర్పంచ్‌గా గెలిపించుకోవాలని 'ఉంగరం' గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కేదారి గీత, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బీఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దమ్మపేట జన హృదయాలలో పగడాల పాగా

దమ్మపేట రూరల్ ,డిసెంబర్ 15

ప్రభాతవార్త

:మండల కేంద్రం దమ్మపేటలో పంచాయతీ అభ్యర్థినిగా సీనియర్ కాంగ్రెస్ నేత పగడాల రాంబాబు సతీమణి పగడాల రమాదేవి సంచలన విజయం సాధించారు. దమ్మపేట పంచాయితీ జనరల్ మహిళకు కేటాయించడంతో పగడాల తన సతీమణిని పోటీలో నిలిపి విజయం సాధించడం ద్వారా నాయకుడిగా ఆ పార్టీలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. తన సామాజిక వర్గానికి అందని ద్రాక్షగా మారిన సర్పంచ్ పదవిని సాధించారు. పగడాల రాంబాబు గతంలో దమ్మపేట జడ్పీటీసీగా పోటీ చేసి ఓటమి చెందారు. తన ఓటమి నుంచి గుణ పాఠాలు నేర్చుకుని అంచలంచెలుగా ప్రజల సమస్యలపై దృష్టి సారించి అందరివాడిగా గుర్తింపు పొందారు. గత పంచాయతీ ఎన్నికల్లో





కేవలం వార్డు మెంబర్ గా గెలుపొందినప్పటికీ పంచాయతీలోని అన్ని వార్డుల్లో సమస్యలు పరిష్కరించడం ద్వారా దమ్మపేట పంచాయతీలో పట్టు సాధించారు. పంచాయితీ పదవికి కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు ఆశించినప్పటికీ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తన సన్నిహితుడైన పగడాల రాంబాబు సతీమణి రమాదేవిని బరిలో నిలిపి ఆయన విజయానికి గట్టి కృషి చేశారు. పగడాలతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేత ధారా యుగంధర్ తన సతీమణిని పోటీలో నిలిపి గట్టి సవాలు విసిరారు. అధికార పార్టీ అనుకూలతలు పగడాల చాతుర్యం ఎన్నికల ముందు ప్రచారం చివరిలో తను గెలుపొందితే ఇంటి, నీటి పన్నులు ఐదు సంవత్సరాలు రద్దు చేస్తానన్నారు. వజ్రాయుధం లాంటి ఆయుధాన్ని వదిలి ప్రత్యర్థికి షాక్ ఇచ్చారు. ఇంటి నీటి పన్ను రద్దు చేస్తానన్న హామీ పగడాలను విజయ తీరాలకు నడిపించింది.

# దమ్మ పేట పంచాయతీ గెలవడం సంతోషంగా ఉంది

**అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయండి**

**కోటి నిధులు ఇస్తాను: ఎమ్మెల్యే**

దమ్మపేట రూరల్ డిసెంబర్ 15

ప్రభాతవార్త

:తను ఎమ్మెల్యేగా గెలిచిన సంతోషం కన్నా దమ్మపేట మేజర్ పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ విజయం ఎక్కువ సంతోషాన్నిచ్చిందని అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. రెండో విడతలో ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన వార్డు సభ్యులు, సర్పంచ్ పగడాల రమాదేవి, రాంబాబులు కాంగ్రెస్ నాయకులతో కలిసి గండిగులపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదినారాయణను



మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్ ,వార్డు సభ్యులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జారే మాట్లాడుతూ దమ్మపేట మేజర్ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ గెలుపు మీది కాదు నాది అన్నారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తను, నాయకులను పేరుపేరునా అభినందించారు.దమ్మపేట గ్రామ అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోటి రూపాయలు నిధులు మంజూరు చేస్తానన్నారు. సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి కావచ్చాయని అది మీ చేతులతో ప్రారంభించాలన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, పారిశుద్ధం వంటి వాటిపై ప్రణాళిక సిద్ధం చేసి తనకు పంపించాలని దమ్మపేట గ్రామపంచాయతీని రోల్ మోడల్ గా తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు చెన్నశెట్టి చిట్టిబాబు, కె.వి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్, చినశెట్టి యుగంధర్, పోతినేని వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం,జెట్టి, గట్ల సర్వేశ్వరరావు, చినబాబు, పిట్టల శ్రీను తదితరు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పల్లె పోరు..ప్రచారం.

**అభ్యర్థులంతా ఎక్కడికక్కడే గప్ చుప్.**

.ఏన్కూరు,డిసెంబర్ 15, ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మూడోవ విడత గ్రామపంచాయతీ ఎన్ని కలు వాడి విడిగా ప్రచారం ముగిసింది.మండల వ్యాప్తంగా సోమవారం సా యంత్రం 5:00 గంటల వరకు ప్రభుత్వ ఆదేశాల కొరకు..ఈసీ నిబంధనల ప్ర కారం ప్రచారాన్ని ప్రశాంతంగా ముగించిన వివిధ పార్టీల అభ్యర్థులు. అభ్యర్థులంతా గప్ చిప్..!ఎక్కడకక్కడే అభ్యర్థులు తమ తమ ఇళ్లల్లో ఉన్నట్లే ఉంటూ..రహస్యంగా త మదైన శైలిలో ఓటు బ్యాంకు కోసం రహస్యంగా..ఓటర్ల ఇళ్లలో గుట్టు చప్పు దు కాకుండా ఎవరికంట కనపడకుండా చాప కింద నీరుల ప్రజానీ ముంభా రంగా సాగించుకుంటున్న వైనం.ఈ విషయమై ఒకరి కంటే ఒకరు పోటీ పోటీ న రహస్య ప్రచారం.అభ్యర్థులకు గెలుపు పై అలజడి..! మూడోవ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యంగా ఎలక్షన్ కోడ్ అ మల్లో నుండి ఎక్కువగా రిజర్వేషన్ ఖరారు అయిన నుండి నామినేషన్ల పర్వ ము ముగిసిన తర్వాత..అధికారులు గ్రామాల్లోని పోటీదారులకు గుర్తులు కే టాయించగానే గెలుపు గుర్రాలు తక్షణమే తమ గుర్తులు ప్రింట్ చేసి ప్రచారా న్ని ముమ్మరం చేసి వాడి వేడిగా నువ్వా నేనా అన్నట్లుగా గ్రామాలలో హోరా హోరీ సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ముగించిన జరిగింది. నువ్వా నేనా గెలుపు పై..గ్రామ పంచా యతీ సర్పంచ్ పదవి కోసం అభ్యర్థులు పడని పాటు లేవు.మొ క్కని మొక్కులు లేవు..దేవుడునైనా ప్రతిరోజు మొక్కుతారో లేదో.. గాని ఓటర్ మహాశయులను ప్రొద్దున లేవగానే అన్నా బాగున్నావే..అమ్మ బాగున్నావే.. అక్కా..తమ్ముడు..అన్నా..చెల్లి అంటూ చేతులు ఎత్తి దండాలు పెట్టుకుంటూ ప్రచారాన్ని ముమ్మరంగా ప్రచారం చేసుకుంటూ ఓటు తమకే వేయండి అం టూ..ఒకరికి..ఒకరు పై చేయి దిశగా ఓటరు మహాశయులను బుజ్జగించారు.అభ్యర్థులు గెలుపు పై తమలో అలజడి..!గెలుపు దిశగా ఎన్నికలవేళ అయిన సందర్భంగా ఎన్నికల ముగిసిన ఎవరు గె లుస్తారో..అభ్యర్థులలో అలజడు మొదలైంది.ఇదే దిశగా రహస్యంగా ఓటరు నాడీ పసిగట్టేందుకు నానా ప్రయత్నం చేస్తున్నారు.గెలుపు పై ధ్యేయంగా డ బ్బు మద్యం వీలైతే మటన్..చికెన్ పంపిణీ కూడా వెనకాడకుండా భారీ భారీ స్కెచ్ లు వేసుకుంటున్న వైనం? మద్యం డబ్బు పంపిణీ జరుగుతుందా..?ఇక పోతే అభ్యర్థులలో పోటీ పోటీగా పెరుగుతున్న తరుణంలో గెలుపుపై ఆ శతో నగదు గాని..మద్యం గాని..వీలైతే నానా రకాల ఒప్పందాలు కుదుర్చుకొ ని ఓటర్ నాడీని బలోపేతం చేసుకునేందుకు మెజార్టీ దిశగా తమ దైన శైలిలో ప్రజలకు అందుబాటులో ఉండి.. అప్పటికప్పుడు నానా రకాల మాటలతో మ భ్యా ఎట్టే దిశగా గెలుపు పై ధ్యేయంగా బుజ్జ గింపులు జరుపుతున్నారు.ఇంత మంది భద్రత సిబ్బం ది..?గ్రామాలలో జరుగుతున్న ఎన్నికల దృశ్య ఈసీ ఆంక్షలు మేరకు ప్రభుత్వ ఆదే శాలు ప్రకా రం..ఎన్నికల అధికారులు.. అదేవిధంగా పోలీసు లు వారిపనుల్లో నిమగ్నమ య్యారు.రాత్రి..పగలు అనే తేడా లేకుండా నగదు మద్యం పంపిన జరగ కుం డా సజావుగా శాంతి యుతంగా ఎన్నికలు జరిపే విధంగా కట్టుదిట్ట మైన చర్యలు తీసు కోవడం జరుగుతుందని బాధ్యత గల ఎన్నికల సిబ్బంది.. అదేవిధంగా పోలీస్ సిబ్బంది..పోలీస్ పహారా మధ్య వాహ నాల ద్వారా గ్రా మాల లోని ప్రధాన కూడలలో గస్తీని గట్టిగా పెంచడం జరిగింది.ఇదే అదును గా ఎన్నికల కోడ్ అమ లులో ఉన్న సందర్భంగా ఎవరైనా అక్రమ మ ద్యం.. నగ దు పంపిణీ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా ఎన్నికల ని బంధనల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని..పోలీసు గట్టి బందోబస్తు ఏర్పా టు చేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నారు.ప్రశాంతంగా ఎన్నికలు జరిగే దిశలో..! మండలంలోని బివిల్ వో లు ఓటర్ స్లిప్పులను ఇంటింటికి పం పిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ఉన్నతాధి కారులు బాధ్యతాయుతంగా అధికారులకు ఎన్నికల విధులను కేటాయించారు. వారు చేయవలసిన పని ఎవరు ఏ విధం గా చేయాలో ట్రైనింగ్ అయినా..అధికారులను సిద్ధం చేయడం జరిగిం ది.త దుపరి ఎన్నికల సామాగ్రితో పాటు..బూత్ స్థాయి అధికారులు..ఫ్రీ సైడింగ్ ఆ ఫీసర్లు సంసి ద్ధంగా వారి వారి క్లస్టర్లకు పంపడం జరిగింది. ఎవరికి ఎలాంటి ఇ బ్బందులు లేకుండా అధికా రులు..వికలాంగులకు.. వృద్ధులకు.. అనారోగ్య బా ధితులకు..దీర్ఘకాలిక బాధితులకు సహా యార్థం వైద్య సిబ్బందిని కూడా ఏర్పా టు చేయడం జరిగింది.ముఖ్యంగా ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా వారు ఓటు వేసేందుకు బూతులను తెలిపే సిబ్బందిని కూడా ప్రిపేర్ చేయడం జరిగి ంది.

# అశ్వారావుపేట వార్త

## సిఐటియు జెండా ఆవిష్కరణలు

దమ్మపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త:



విశాఖపట్నంలో ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకూ జరుగు సిఐటియు అఖిలభారత మహాసభలను పురస్కరించుకొని సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపుమేరకు మండల కమిటీఆధ్వర్యంలో కార్మికుల ఇండ్ల వద్ద జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ రఘు మాట్లాడుతూ కార్మిక చట్టాలు పూర్తిగా మార్చివేసి కొత్త చట్టాలు తీసుకువచ్చిన నేపథ్యంలో అ ఖిలభారత మహాసభల్లోప్రత్యేకంగా చర్చించనున్నట్లు తెలిపారు. కార్మిక ఉద్యమాలు మరింతగా ముందుకు తీసుకువెళ్ళేందుకు ఈ మహాసభల్లో జాతీయ నాయకులు నిర్ణయాల చేయనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు రామకృష్ణ, బత్తుల శ్రీను, ప్రసాద్, యుగంధర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం సర్పంచ్‌ను సన్మానించిన మాజీ ఎంపిపి



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

మండలంలోని అనంతారం గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసివిజయం సాధించిన సర్పంచ్‌ను మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి సోమవారంఘనంగా సన్మానించారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో అనంతారంలో సునావత్ అనూషవిజయం సాధించగా ఆమె ఇంటికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్ళి శాలువాతో సత్కరించి జల్లిపల్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుఎస్ ప్రకాషరావు, కాసాని చంద్రమోహన్, సత్యవరపు సంపూర్ణ, మాజీ ఎంపిపి బరగడ కృష్ణ, మోటూరి మోహన్, ఈదర రాంబాబు, సోమ్లా నాయక్, రవి కుమార్, శ్రీను, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణతో కూడిన ఉద్యోగమేళా

దమ్మపేట రూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త :

ఈనెల 18వ తేదీన దమ్మపేట వాసవి భవన్ లో ఉదయం 9 గంటల నుంచి ఐటీసీ,ప్రథమ ఫౌండేషన్, మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తో కూడిన ఉద్యోగ మేళ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.18 నుంచి 35 సంవత్సరాల కలిగి 8 ,9 ,10 ,ఇంటర్, ఐటిఐ ,డిగ్రీ, డిప్లమా చదువుకున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు. భద్రాచలంలో 45 రోజులపాటు ఉచిత శిక్షణ ఇచ్చి ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు అవకాశాలు కల్పించనున్నారు. శిక్షణ కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్, సోలార్ ,ప్లార్లర్ ,నర్సింగ్ ,హోటల్ మేనేజ్మెంట్ ,మెకానికల్ మొదల రంగాలలో ఉచిత శిక్షణ అందిస్తున్నారు. శిక్షణ సమయంలో భోజన వసతి, ఉచిత స్టడీ మెటీరియల్ ,యూనిఫామ్స్, షూస్ అందిస్తారు. కావున నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు.

## సిఐటియు 18వ మహాసభలు జయప్రదం చేయండి

నాంపల్లి,15 డిసెంబర్, ప్రభాతవార్త:

సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు ఈనెల 31, జనవరి 1, 2, 3,4, తేదీలలో విశాఖపట్నంలో జరుగునున్నాయని,ఈ మహాసభలు జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. వాడవాడనా సిఐటియు కార్యకర్తలు ఎండపై జెండా ఆవిష్కరణలు చేశారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో 1970లో సిఐటియు ఏర్పడినప్పటి నుండి దేశంలో కార్మిక వర్గ హక్కుల కోసం అనేక పోరాటాలు చేసింది సిఐటియు అని అన్నారు. సిఐటియు కేవలం కార్మికుల హక్కులే కాకుండా రైతాంగం వ్యవసాయ కార్మికులు సామాజిక సంఘాల పోరాటాలకు సంఘీభావంగా అండగా నిలుస్తుందని వారన్నారు.

# గ్రామ అభివృద్ధికి పట్టం కట్టండి



**గెలిచిన సర్పంచ్ లతో గోపాల్ రెడ్డి**

**కామేపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**

ప్రజలు నమ్మకంతో విశ్వాసంతో గెలిపించిన సర్పంచ్ లు గతం కంటే మెరుగ్గా గ్రామాలను అభివృద్ధి చేయాలని,దాని కొరకు పూర్తిగా నిధులు సమీకరించడానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దలు,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ సహకారంతో నేను,నాతో పాటు ఇంకా నాయకులు పూర్తిగా సహకరించగలరని, జిల్లా కాంగ్రెస్ నాయకులు,కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ హామీ ఇచ్చారు.రెండో విడత ఎన్నికల పోలింగ్ లో కొమ్మినేపల్లి,రుక్కి తండా గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో విజయభేరి మ్రోగించిన క్రమంలో రుక్కి తండా ఉపసర్పంచ్ కు పోటీ పెరగడం వలన సోమవారం మల్లి బాబు యాదవ్ సమక్షంలో పరిమి శెట్టి సాంబయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ కొమ్మినేపల్లి,రుక్కి తండా గ్రామ పంచాయతీల సర్పంచ్ ధరావత్ అనురాధ, గుగులోతు రమాదేవి,ఉప సర్పంచ్ లు మేకల మల్లికార్జునరావు,పరిమిశెట్టి సాంబయ్యలను,వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు..సర్పంచ్ అంటే గ్రామానికి మొదటి పౌరుడు మాత్రమే కాకుండా గ్రామానికి సంబంధించి అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలను చూసుకోవాల్సిన బాధ్యత ఉందని,ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా,రాజకీయాలు,వర్గాలకతీతంగా అందరినీ కలుపుకొని పోవాలని, వర్గాలు కేవలం ఎన్నికలకు ముందు మాత్రమే ఉండాలని మల్లి బాబు యాదవ్ సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,జిల్లా నాయకులు మద్దినేని రమేష్ బాబు,.గుగులోతు రవి తోటకూరి భద్రయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు,దిండిగల శబరి నాథ్,షేక్ రబ్బానీ పాషా,ధరావత్ లాలు,జన్నారపు లింగయ్య,అంబడిపూడి అప్పయ్య,వార్డు మెంబర్లు భూక్య బుజ్జి,జాటోత్ కవిత, చిన్నబోయిన అరుణ,ఉబ్బని నాగార్జున, పర్మిశెట్టి సాంబయ్య,కురుసం రామ్మూర్తి, గుగులోతు కిషన్,గుగులోత్ మంగ్యా, గ్రామ పెద్దలు ఉబ్బని రాములు,ఉబ్బని భద్రయ్య చిన్నబోయిన కృష్ణ,కానబోయిన భిక్షం జాటోత్ రామ,కురుసం రవి,లకావత్ రాములు,బానోతు భీముడు,బానోత్ దేవ్ సింగ్,బానోత్ దానియా,నాగండ్ల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ముగిసిన ఎన్నికల ప్రచారం

**కారేపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త**

స్థానిక సంస్థలకు సంబంధించి ఈనెల 17వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీల ఎన్నికలకు సోమవారం సాయంకాలం ఐదు గంటలకు ఎన్నికల ప్రచారం ముగిసింది. మండలంలో41 గ్రామపంచాయతీలకు 6 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడంతో 35 గ్రామపంచాయతీలకు 356 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. సింగరేణి మండలం మొత్తంగా 41 గ్రామపంచాయతీల సర్పంచులకు నామినేషన్లు 257 వచ్చినవి .అందులో కొన్ని తిరస్కరించబడగా 235 నామినేషన్లు ఎన్నికల అధికారులు ధ్రువీకరించారు. ఇకపోతే 356 వార్డులకు 860 నామినేషన్లు రాగా రిజెక్ట్ కాగా 838 మిగిలాయి.గత ఆరు రోజులుగా మండలంలో పోటీ చేసే అభ్యర్థులు హోరాహోరీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికలకు మరొక్క రోజే గడువు ఉండటంతో అభ్యర్థులు ఓట్లు రాబట్టే పనిలో నిమగ్నమయ్యారు అస్త్రాలు ప్రయోగిస్తూ వస్తున్న అభ్యర్థులు ఇప్పుడు ప్రలోభాలకు తెర లేపబోతున్నారు. పోలింగ్ కేంద్రాలపై దృష్టి పెట్టిన అభ్యర్థులు పోలింగ్ ఏజెంట్లకు పెద్ద మొత్తంలో డబ్బులు అప్పగిస్తున్నారు. గ్రామాల్లో పలువురు అభ్యర్థులు జోరుగా మద్యం పంపిణీ చేస్తున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల ఏజెంట్లతో ప్రధాన పార్టీల అభ్యర్థులు మాట్లాడి డబ్బులు సమకూర్చుతున్నట్లు తెలిసింది. ప్రధానంగా మహిళా సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాలపై దృష్టి కేంద్రీకరించి, వారికి పెద్ద ఎత్తున నగదు పంపిణీ చేసే పనిలో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. ఇలా గెలుపే ధ్యేయంగా అభ్యర్థులు ఇన్నాళ్ల ప్రచారం చేయగా, ఇప్పుడు ప్రలోభాలకు తెర లేపబోతున్నారు.సర్పంచుల ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 19 గ్రామపంచాయతీలో త్రిముఖ పోటీ అనివార్యమైంది. మండల కేంద్రమైన కారేపల్లి భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలలో 8 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు . మండలంలో 10 గ్రామపంచాయతీలో ముఖాముఖి పోటీ నెలకొంది. రెండు పంచాయతీలలో నలుగురు అభ్యర్థులు పోటీలో ఉండగా ఒక పంచాయతీలో 5 గురు అభ్యర్థులు మంగలి తండా పంచాయతీ లో ఏడుగురు అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. పోటీచేసిన సర్పంచ్ వార్డు సభ్యుల భవితవ్యం బుధవారం జరిగే ఎన్నికల్లో తేలనున్నది.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి ఉత్సవం

## శబరిమలైకి తరలి వెళ్లిన అయ్యప్ప దీక్ష స్వాములు



**కామేపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం టేకుల తండా రామాలయంలో లకావత్ వీరన్న గురు స్వామి,మొండ్రు పుల్లయ్య గురుస్వామి ల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం ను అత్యంత భక్తిశ్రద్ధల తో సోమవారం వైభవంగా నిర్వహించారు. 26 మంది మాలాధారణ చేయడంతో వారి బంధువులు,స్నేహితులు తో ఆలయం కిటకిటలాడిపోయింది.జాతర వాతావరణం తలపించింది.దీంతో గ్రామంలో పండుగ వాతావరణం తో పాటు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో టేకుల తండా గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ జరపల రెడ్డి నాయక్, ఉప సర్పంచ్ లకావత్ నందా నాయక్, మాస్సింగ్,ఉపాధ్యాయులు మాలోత్ రాజా నాయక్,సపావత్ కిషన్ నాయక్, దూప్ సింగ్,లాలూ నాయక్,మంగీలాల్ నాయక్,నందా నాయక్,భద్రాజి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొణిజర్ల పీహెచ్సీని తనిఖీ చేసిన పిఒ



**కొణిజర్ల డిసెంబర్ 15 ప్రభాత వార్త:**

మండల కేంద్రం కొణిజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంకం అరుణాదేవి సోమవారంనాడు ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా వైద్యశాలలో రోగులకు అందుతున్న సేవలు గురించి స్థానిక వైద్యాధికారిని డాక్టర్ ఎం శారద ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పిహెచ్సిలో ప్రతిరోజు పంపుతున్న శాంపుల్స్ వివరాలను లాబ్ టెక్నీషియన్ వీరయ్యని అడిగి తెలుసుకొని, ఫార్మసి స్టోర్స్ తనిఖీ చేసి మందుల వివరాలను స్టాక్ రిపోర్టు వెరిఫై చేశారు. ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, లేని మందులను ఇండెంట్ పెట్టాలని స్టాఫ్ నర్స్ రజని ని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మిషన్ సెంటర్లో పని చేసే మిడ్ లెవల్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ తప్పనిసరిగా ఉదయం 9 గంటల నుంచి నాలుగు గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని,క్యాన్సర్ కేసులు వివరాలను నమోదు చేయాలని,1415సంవత్సరాలున్న బాలికలకు క్యాన్సర్ టీకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ పై వారి వారి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నేషనల్ హెల్త్ మిషన్ పిఒ. దుర్గ, సీహెచ్ఓ దుర్గా మల్లీశ్వరి, హెల్త్ సూపర్వైజర్స్ భాస్కర్ రావు, రోజా రాణి, ల్యాబ్ టెక్నీషియన్ వీరయ్య, హెల్త్ అసిస్టెంట్ నరసింహారావు ఉన్నారు.




## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి



**కారేపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త**

ఈ నెల 17వ తేదీన జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని వైరా ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సోమవారం సింగరేణి మండలం లోని ,పేరేపల్లి గ్రామంలో పర్యటించి సర్పంచ్ అభ్యర్థి బాణోత్ పద్మ వతి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు, గిరిజన తండాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మహాలక్ష్మీ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్తో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు.మెజార్టీ గ్రామ పంచాయతీలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల నాగేశ్వరరావు, బాణోత్ వీరభద్రు, బొల్లా రమేష్, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**వైరా రూరల్ డిసెంబర్ 15 (ప్రభాతవార్త)**

వైరా మండలం స్టేజి పినపాక గ్రామ రైతులు యువత రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కొనుగోలు విషయంలో బిల్లులు ఆలస్యం చేయొద్దని సోమవారం వైరా మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావును కలిసి వినతి పత్రం అందజేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో 8 లారీలకు సంబంధించిన బిల్లులు రిలీజ్ చేయకపోవడంతో స్టేజి పినపాకపినపాక యూత్ మరియు గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి కృష్ణారావు సూచనతో ఉప సర్పంచ్ గుడిపూడి రణధీర్ ఆధ్వర్యంలో ఏవో దృష్టికి తీసుకు వెళ్లార, వెంటనే స్పందించి మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్ సమస్యను కలెక్టర్ కి తీసుకొని వెళ్లి వెంటనే సమస్యను పుష్కరించారు అని వారు తెలిపారు. సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంగారం మాట్లాడుతూ రైతుల సమస్యలను నిత్యం పరిష్కరిస్తామని రైతులకు ఎక్కడ ఇబ్బంది రాదని రైతు కోసమే ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారుఈ కార్యక్రమం లో పినపాక గ్రామ రైతులు మరియు పినపాక యూత్ సభ్యులు ఉపసర్పంచ్ గుడిపూడి రణధీర్, తుమ్మలపల్లి లక్ష్మణ్, చల్లగుండ్ల హరి బాబు, చెరుకూరి సతీష్, బోడేపూడి వినయ్ కుమార్, పంతగని పూర్ణచంద్ర, నల్ల సాయి, నిఖిల్, తన్నీరు సాగర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు..

## భాగ్యమ్మ మృతదేహానికి నివాళులర్పించిన అచ్చయ్య

**కామేపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో దోమల బాలశౌరి మాతృమూర్తి దోమల భాగ్యమ్మ మృతి చెందారు.ఆమె మృతదేహాన్ని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,నాయకులు జల్లి రాములు,మంచాల వెంకన్న సోమవారం సందర్శించి నివాళులర్పించారు.బాలశౌరి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.భాగ్యము మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముప్పాల రాము,బియ్యని వినయ్,గుడిపెల్లి గోపి,నీరుడు నాగరాజు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే గ్రామాలు అభివృద్ధి: ఎమ్మెల్యే

- "కాకర్ల రేవతి" గెలుపు కోసం గంగారంలోబారీ ర్యాలీ..

- పంచాయతీల్లో రోడ్ షోలు నిర్వహించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ నెంబర్ల ఎన్నికలు బుధవారం పోలింగ్ జరుగుతుండటంతో ఎన్నికల ప్రచారం చివరి రోజు అయిన బుధవారం సత్తుపల్లి మండలంలో గంగారం, కొత్తూరు, గౌరీగూడెం, సిద్ధారం , సదా శివునిపాలెం, తదితర గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్ ప్రచారాన్ని నిర్వహించి ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను వార్డ్ నెంబర్లను అధిక మెజార్టీ ఓట్లతో గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారం చివరి రోజు అయిన బుధవారం రాజకీయ చైతన్యం కలిగిన గంగారం గ్రామంలో గ్రామ అభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి కాకర్ల రేవతి కత్తెర గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పెద్ద ఎత్తున ప్రజలు హాజరై కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాదాలతో భారీ ర్యాలీతో కథం తొక్కారు. గ్రామంలో మోటార్ సైకిల్స్, ట్రాక్టర్లో, ద్విచక్ర వాహనాలపై, ప్రజలు పెద్దఎత్తున ర్యాలీగా బయలుదేరి వెళుతుండగా ముందు బాగాన డీజే తో కాంగ్రెస్ పాటలతో ఓరెత్తుకుంటూ ఈ ర్యాలీ నడిచింది. గ్రామాల్లో అన్ని వీధులలో ర్యాలీ నిర్వహించి రింగ్ సెంటర్ లోకి వచ్చిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద మాట్లాడుతూ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను వార్డు సభ్యులను గెలిపించుకుంటే ఆయా గ్రామాల్లో ప్రభుత్వం



ద్వారా వచ్చే ప్రతి పథకం అందజేస్తూ గ్రామాలు అభివృద్ధి చేయడానికి మా వంతు కృషిచేస్తామని ఆమె అన్నారు. రెండేళ్ల కాలంలో గతంలో ఏ ప్రభుత్వం చేయలేనటువంటి పనులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పాలనలో ప్రజలకు కోట్లాది రూపాయల విలువైన పనులు చేసి ప్రజలు మెచ్చే విధంగా పాలన కొనసాగిస్తూప్రజా ప్రభుత్వం గా పేరు తెచ్చుకున్న ఈ పాలనను ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను బుధవారం జరిగే పోలింగ్ రోజు వారికి కేటాయించిన గుర్తులు పై ఓట్లు వేసి గెలిపించాలని పై గ్రామపంచాయతీలోని ఓటర్లను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కోరారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, చల్లగుండ్ల నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతి తోపాటు మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి(చిట్టి నాయన) గ్రామ అభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు ,కావేటి అప్పారావు, జల్లిపల్లి వాసుదేవరావు ,కోటమర్తి రమేషు, కరాటే రమేష్, కొత్తూరు, గౌరి గూడెం, సిద్ధారం, సదా శివునిపాలెం, పాకల గూడెం, కిష్టాపురం,కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు అయినంపూడి శ్రీనివాసరావు, తోటకూర అనూష, తోటకూర లక్ష్మయ్య, చాట్ల దుర్గ ,చీకటి చిట్టి రావు, ధారావత్ సునీత, పొన్నగంటి జోగారావు, గుమ్మల్ల అప్పారావు, మలిశెట్టి శ్రీనివాసరావు, చిన్న శెట్టి మాధవ్, లతోపాటు సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

## జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభలో

రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య

- టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా

టి.సంతోష్ చక్రవర్తి ఎన్నిక

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ప్రభుత్వంతో రాజ్యాంగ బద్దంగా పోరాడుతామని, అందుకు జర్నలిస్టులంతా ఐక్య కార్యాచరణకు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ ఎప్పటికీ జర్నలిస్టుల పక్షానే నిలుస్తుందనీ, పాలకుల పక్షం కాదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా సమస్యలపై పోరాడుతుందని పేర్కొన్నారు.ఆదివారం ఖమ్మంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ టి. సంతోష్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా సంఘం బాధ్యులు, సభ్యులు సంఘ నియమ నిబంధనలకు లోబడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, స్థానిక జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యత, పనిలో పట్టుదల, క్రమశిక్షణతో కర్తవ్యాలు నిర్వర్తించడం ద్వారా సంఘ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన కోరారు. సంఘాన్ని దెబ్బతీసేలా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తప్పులు చేసే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవ్వకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై




కుటుంబ పోషణ భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను నిరక్ష్యం చేశాయని, అదే బాటలో ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఖిపాత్రికేయుల పోరు యాత్రఖి చేపట్టక తప్పదని హెచ్చరించారు. ఈ మహాసభలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్లు వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.రాజేందర్, పాల్వాయి జానయ్య తదితరులు ప్రసంగించారు. ఖమ్మం జిల్లా ఫెడరేషన్ నాయకులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, లీగల్ అడ్వయిజర్ పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

- టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మంలో జరిగిన తృతీయ మహాసభలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా టి. సంతోష్ చక్రవర్తి, కార్యదర్శిగా నానబాల రామకృష్ణ, కోశాధికారిగా అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులుగా అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వర రావు, సంయుక్త కార్యదర్శులుగా కొదుమూరి భద్రయ్య, కుంభం రవి కుమార్ లు ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులుగా అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందబోయిన నాగకృష్ణ, వేములకొండ రమేష్, మల్లెల శిల్ప, నైని స్వాతి తదితరులు ఎన్నికయ్యారు.తెలంగాణ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీబీజేఏ) జిల్లా అధ్యక్షుడిగా వందనపు సామ్రాట్ గుప్తా ఎన్నికయ్యారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

మహదేవపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఎన్నికల విధుల గురించి మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు, తగిన సూచనలు చేశారు. సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా, విధులు నిర్వహించాలని అన్నారు. అలాగే మెడిగడ్డ బ్యారేజ్‌ని కూడా సందర్శించారు.




## పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకున్న ఉద్యోగులు

పెనుబల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త



మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సంబంధించి రేపు జరగనున్న మండలంలోని కొందరు ఉద్యోగులకు ఎన్నికల విధులు నిర్వహించేందుకు ఇతర ప్రాంతాల్లో నియమించడంతో తమ ఓట్లను పోస్టల్ బ్యాలెట్ ద్వారా సోమవారం పెనుబల్లి మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటును వినియోగించుకున్నారు. పోస్టల్ ఓటు వేసేందుకు 150 మంది దరఖాస్తు చేసుకోగా 150 మంది తన ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా పోలీసుల భద్రత కల్పించి ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేశారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

పెనుబల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

రేపు జరగనున్న పంచాయితీ మూడో విడత ఎన్నికల్లో పెనుబల్లి మండలంలో 30 పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి అందులో భాగంగా పెనుబల్లి మండలంలోని కొన్ని గ్రామాలను వియం బంజర పోలీస్ సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు మండలంలో ఇద్దరు ఏసీపీలు,సిఐలు, ఎస్సైలు సిబ్బంది మొత్తం 300 మందిని ఉపయోగిస్తున్నట్టు ఎస్సై వెంకటేష్ తెలిపారు ముఖ్యంగా లంకపల్లి, రామచంద్రపురం, రామచంద్ర బంజర,చింతగూడెం గ్రామాలలో సంఘ వ్యతిరేక శక్తులు గ్రామాలలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే పోలీసులు తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా రాజకీయ పార్టీలు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు

## అమర జీవిపొట్టి శ్రీరాములుకు నివాళులు

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం గాంధీ చౌక్ పి ఎస్ ఆర్ రోడ్డు లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులను సమర్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘ అధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కొరకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు ఆర్యవైశ్య నాయకులు శ్రీ కోదుమూరి జగన్నాథం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణాన్ని జాతి ఎన్నటికీ మరువదని ప్రతి తెలుగు భాష మాట్లాడే వారి గుండెల్లో వారు ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం 3 టౌన్ బిజెపి ప్రధాన కార్యదర్శి కొంకిమళ్ళ మృత్యుంజయరావు ఖమ్మం మూడవ నగర అభివృద్ధి సాధన సమితి అధ్యక్షులు వెలంపల్లి వెంకట సుబ్బారావు. కొదుమూరు భద్రయ్య.. చెడే జనార్ధన్.. ప్రతాపని బ్రహ్మనందం. సంఘ సేవకురాలు సిద్ధం శెట్టి నాగమణి తదితరలు పాల్గొన్నారు



# బీఆర్ఎస్ సర్పంచ్, వార్డుమెంబర్లను అభినందించిన కందాళ

**కూసుమంచి, డిసెంబర్ 15 (ప్రభాతవార్త)**

కూసుమంచి మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచ్, వార్డుసభ్యులను పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీలోని సాయిగణేష్ నగర్ క్యాంపు కార్యాలయంలో 2వ విడత పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు కందాళను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీచేసి గెలుపొందిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. పార్టీకోసం అహర్నిశలు కష్టపడే వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. కందాళను కలిసినవారిలో గుర్వాయిగూడెం సర్పంచ్ బాణోత్ భిక్షం నాయక్,



ఉప సర్పంచ్ పందిరి సాయి, జుజ్జుల్ రావుపేట సర్పంచ్ దాట్ల సలీం, భగత్వీడు సర్పంచ్ భూక్యా వసంత్ లక్ష్మీ, ఉప సర్పంచ్ పాల్యా రామ్మూర్తి, మంగల్ తండా సర్పంచ్ గుగులోత్ మాధవిరామరావు, గైగోళ్ళపల్లి సర్పంచ్ బాదావత్ అనూష సైదులు, జక్కేపల్లి సర్పంచ్ నలబోలు చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ గరిడేపల్లి కోటయ్య, వార్డు మెంబర్లను సత్కరించి వారి విజయంలో అహర్నిశలు పనిచేసిన ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలను, పార్టీ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# కూసుమంచి సర్పంచ్, ఉపసర్పంచును అభినందించిన భీమిరెడ్డి

**కూసుమంచి, డిసెంబర్ 15 (ప్రభాతవార్త)**

కూసుమంచి మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గా చెన్ను వెంకటరమణ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డిని సోమవారం సర్పంచ్ కొండ క్రిష్ణవేణి, ఉపసర్పంచ్ చెన్ను వెంకటరమణ, వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మేజర్ పంచాయతీలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులను ఈ సందర్భంగా భీమిరెడ్డి ప్రత్యేకంగా



అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రం కూసుమంచి గ్రామాన్ని మంత్రి అందదండలతో ప్రగతి పరుగులు పెట్టేలా పాలన అందించాలని ఆకాంక్షించారు. కూసుమంచికి సంబంధించి సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రజలకు సుపరిపాలన అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ చెన్ను వెంకటరమణ మాట్లాడుతూ తమపై ఇంతటి గురుతర బాధ్యత పెట్టినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలందరి మన్ననలు పొందుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలి

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**హుజూర్ నగర్ క్రైమ్ , డిసెంబర్ 15 , ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీ ఎన్ని కలను నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ప్రజలు , నాయకులు, పోటీ చేసే అభ్యర్థులంతా సహకరించాలని హుజూర్ నగర్ సిఐ జి .చరమందరాజు, ఎస్ఐ మోహన్ బాబు లు అన్నారు. పోలీసు భరోసా కార్యక్రమం లో భాగంగా సోమవారం మండలంలోని బూరుగడ్డ, లింగగిరి, శ్రీనివాసపురం గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించటానికి పోలీసు విభాగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని



వివరించారు . ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని ,శాంతి భద్రతలకు విఘాతము కల్పిస్తూ ఎన్నికలు సజావుగా జరగకుండా అడ్డుకొనే వారి పై కఠిన చర్యలు తీసుకొనున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో ని నామినేషన్ నుంచి ఫలితాల వరకు ర్యాలీలకు అనుమతులు లేవని చెప్పారు. క్షణికావేశంతో గొడవలకు పోయి కేసులు పలు కావొద్దని సూచించారు . బెల్టుషాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేయనున్నట్లు చెప్పారు. పోటీలో ఉన్న అభ్యర్థులు కానీ వారి తరుపున ఇతరులతో డబ్బు, బహుమతులు , మద్యం పంపిణీ చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేయవద్దని అలాంటి వి ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని వారిపై కఠిన చర్యలు ఉంటాయని గ్రామస్తులకు వివరించారు . సోదర భావంతో ఎన్నికలకు వెళ్లాలని,సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రచారం ,చర్యలు చేసినా , వ్యక్తులను టార్గెట్ చేస్తూ పెట్టే పోస్టులపై పోలీస్ మానిటరింగ్ ఉందని చెప్పారు. సోషల్ మీడియా లో ఒకరిపై ఒకరు అనవసరపు ప్రచారం చేయవద్దన్నారు.గెలిచిన తరువాత చేసే అభివృద్ధి, సంక్షేమం పై హామీలిస్తూ ఓటరు ఆలోచనను మీవైపుకు తిప్పుకోవాలే తప్ప ప్రలోభాలకు గురిచేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమములో పోలీసు సిబ్బంది , ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ ఏజెంట్లుగా పోలీసులు :మాజీ మంత్రి గుంటకండ్ల

**గరిడేపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

:హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కొందరు ఎస్సైలు చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం గరిడేపల్లి మండలం పొనుగోడు, గడ్డిపల్లి, కుతుబ్షాపురం గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. చింతలపాలెం, గరిడేపల్లి పరిధిలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, ఉదయం నుంచి సాయంత్రం వరకు బైండోవర్ కేసులు పెడుతున్నారని తెలిపారు. తమ నాయకులపై అక్రమ కేసులు పెడితే



సహించబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన ఆయన, అరవై ఏళ్ల పాలనలో అభివృద్ధి చేయలేదని, ఇప్పుడు రెండేళ్ల పాలనలోనూ ప్రజలకు ఉపయోగపడే ఒక్క పనీ చేయలేదని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ప్రజలకు కళ్లముందే కనిపిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలనే కాంగ్రెస్ సరిగా అమలు చేయలేకపోతుందని విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లకు పిలిపించి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. పలుచోట్ల పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలుగా పనిచేస్తున్నారని, అమాయకులను వేధిస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, ప్రజావ్యతిరేక ప్రభుత్వాలు ఎక్కువకాలం నిలవవని అన్నారు. కేసీఆర్‌ను వదులుకున్నామన్న పశ్చాత్తాపం ప్రజల్లో మొదలైందని, మరో రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని ప్రజలే చెబుతున్నారని జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.




# మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ గా మద్దినేని



**నేలకొండపల్లి డిసెంబర్ 15 ప్రభాతవా ర్త**

నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గా మద్దినేని మహేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు వివిధ కారణాల వలన నిలిచిన ఉప సర్పంచ్ ఎన్నికను సోమవారం నేలకొండపల్లి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సమావేశంలో ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. రిటర్నింగ్ అధికారుల సమక్షంలో జరిగిన పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక లో టీడీపీ కి చెందిన 10 వ వార్డు సభ్యులు మద్దినేని మహేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, స్వతంత్రులు బలపరిచారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మద్దినేని మహేశ్వరావును గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, టీడీపీ నాయకులు పావులూరి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్ తో పాటు పలువురు అభినందించారు. మండలం లోని గువ్వలగూడెం లో బీఆర్ఎస్ ,కాంగ్రెస్ పొత్తులో బీఆర్ఎస్ కు చెందిన మన్నె రమేష్ ను ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు. అదే విధంగా మంగాపురంతండాలో 8వ వార్డు కు చెందిన డి.నాగరాజు ను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు. ఆయన ను సర్పంచ్ దీరావత్ ఆశోకరాణి, దీరావత్ రాధాకృష్ణమూర్తి తదితరులు అభినందించారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచ్ లే సుప్రీమ్

## విశేష అధికారాలు కల్పించిన నూతన పంచాయతీరాజ్ చట్టం

**నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**

గ్రామానికి సంబంధించిన సర్వాధికారాలు పంచాయతీవే. గ్రామ పంచాయతీలలో సర్పంచే సుప్రీం. గ్రామ సభల తీర్మానాలే శాసనాలు. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలకు విశాలమైన అధికారాలు కల్పించాయి ప్రభుత్వాలు. దీంతో స్వయం పాలన మరింత దగ్గరైంది. దీంతో అభివృద్ధి వేదికగా గ్రామ పంచాయతీ పని చేయాల్సి ఉంటుంది. గ్రామాలలో రోడ్లు, పారిశుద్ధం, నీటి సరఫరా, వీధి దీపాలు వంటి సేవల సమన్వయం గ్రామ పంచాయతీ సమావేశాలలో జరుగుతుంది. సర్పంచ్ అధ్యక్షతన తీసుకునే నిర్ణయాలు గ్రామ చట్టాలుగా అమలవుతాయి. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, ఖర్చులు, ఆదాయ వ్యయాలు గ్రామ సభలో తెలియజేస్తారు. ప్రత్యక్ష ఎన్నికల ద్వారా వచ్చిన సర్పంచ్ సభ్యులకు అవిశ్వాసం ప్రకటించే హక్కు ఉండదు. ఇది వారి పదవికి నిర్దిష్ట రక్షణ ఇస్తుంది. అయితే తప్పుడు నిర్వహణ, ఆడిట్ లోపాలు, నిధుల అనవసర వినియోగం, అధికార దుర్వినియోగం పరిస్థితుల్లో కలెక్టర్లకు తొలగించే అధికారం ఉంటుంది. సర్పంచ్ రాజీనామా చేస్తే, జిల్లా పంచాయతీ అధికారికి సమర్పించాలి. గ్రామ పంచాయతీ సభలకు సర్పంచ్ అధ్యక్షత వహిస్తారు. సర్పంచ్ లేకపోతే ఉపసర్పంచ్ బాధ్యత నిర్వహిస్తారు. పాలకవర్గం పనులను పర్యవేక్షించి, ఫైనాన్సులను ఖర్చు చేసే అధికారం కలిగి ఉంటారు. కార్యదర్శి పనులను సర్పంచ్ పర్యవేక్షిస్తారు. గ్రామ అభివృద్ధికి నిధుల విడుదలపై చెక్ పవర్ ఉంటుంది. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం సర్పంచులకు నెలకు రూ.6,500లు జీతం ఇస్తారు. సర్పంచ్ పదవి ఖాళీ అయితే 120 రోజుల్లో తిరిగి ఎన్నిక నిర్వహించి కొత్త సర్పంచ్ ను ఎన్నుకోవాలి. అప్పటి వరకు ఉపసర్పంచ్ తాత్కాలిక బాధ్యతలను నిర్వహిస్తారు.

---

ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మాశెట్టి శ్రీహరి, నల్లపాటి భాస్కర్, మేళ్లచెర్వు వెంకటరమణ, పలువురు బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెంలో కాంగ్రెస్‌కు పునర్ వైభవం



**20 ఏళ్ల తర్వాత సర్పంచ్ స్థానం కైవసం**

**శ్రేణుల్లో ..కొత్త ఉత్తేజాన్ని నింపిన చావా పంబి**

**మండలాన్ని కాంగ్రెస్ కంచుకోటగా మార్చేందుకు కృషి**



ఎర్రుపాలెం, ప్రభాతవార్త

నియోజకవర్గంలో నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎర్రుపాలెం మండలం పూర్తిస్థాయి కాంగ్రెస్ కంచుకోటగా అడుగులు వేస్తోంది. నాలుగోసారి శాసనసభ్యులుగా గెలిచిన మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం పదవిని పొందడం తో రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం కీలక పాత్రను పోషించేదిగా మారింది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆరు గ్యారెంటీ లతోపాటు ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై చేపడుతున్న పనులు రాజకీయ పార్టీల్లో ఉన్న ముఖ్య అనుభవిజ్ఞులైన నాయకులను తామెందుకు భట్టి విక్రమార్కకు తోడై ఆయన అడుగుల్లో అడుగేస్తూ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి తమ వంతు బాధ్యతను పోషించకూడదనుకున్న అనేక మంది నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఇదే క్రమంలో ఎర్రుపాలెం మండలంలో కథ టిఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీ కోసం అశేషంగా బాధ్యతను నిర్వహించిన సీనియర్ నాయకుడు ఎర్రుపాలెం మండల జడ్పిటిసిగా, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్గా పనిచేసిన చావా రామకృష్ణ ఆయన అనుచరునిగా తెలుగుదేశం పార్టీ నుండి టిఆర్ఎస్ వరకు మండలానికి అధ్యక్షులుగా క్రియాశీలక పాత్రను పోషించి బడుగు బలహీన వర్గాల్లో ఒక రకమైన నమ్మకపు నాయకత్వాన్ని నిలిపిన ఈ ద్వయం ఈ ధ్వయం కాంగ్రెస్లో చేరడంతో మండలంలో పార్టీకి ఉన్న బలానికి వీరి రాక తో మండల పరిధిలోని గ్రామ గ్రామాన పార్టీలకు చెందిన అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఎర్రుపాలెం మండలంలో హస్తం పార్టీ హవా కు ఎదురులేకుండా పోయింది. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా చావా రామకృష్ణ నాయకత్వంలో పంబి సాంబశివరావు ఇతర నాయకులు పాత కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అడుగులు వేశారు. సుదీర్ఘకాలం తర్వాత ఎర్రుపాలెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచిగా గెలవడం ఒక అంశం అయితే, పలు గ్రామాల్లో ఏకగ్రీవలతో పాటు మరికొన్ని గ్రామాల్లో అభ్యర్థుల గెలుపుకు వితోతికంగా బాధ్యత వహిస్తూ ఫలితాలను కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా చేయడం వీరి నాయకత్వ విధానాలకు అనుభవానికి ప్రజల్లో వీరి పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. పాత కొత్త నాయకత్వాల మధ్య కొంత ఆధిపత్య ధోరణులు కొత్తగా పార్టీలో చేరిన నాయకత్వానికి కొంత ప్రతి బంధకంగా మారింది. సామాజిక వర్గాలుగా పాత కొత్త కాంగ్రెస్ నాయకులుగా ఎవరికి వారు విడిపోవడం సమన్వయానికి అవకాశం లేకుండా అభ్యర్థుల ఎంపిక చేపట్టడంతో మండలంలో అత్యధిక గ్రామాలు ఏకగ్రీవం కావలసిన పరిస్థితులకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ప్రత్యర్థులుగా పోటీ పడడం పరోక్షంగా టిఆర్ఎస్ పార్టీకి లాభాన్నీ చేకూర్చింది. నామమాత్రపు పోటీ కూడా ఇవ్వలేని పరిస్థితులకు ప్రతిగా టిఆర్ఎస్ అభ్యర్థులు వార్డు సభ్యులుగా పలు గ్రామాల సర్పంచులుగా గెలవడం ఈ అసమన్వయ ఒకరిద్దరుపాత కాంగ్రెస్ నాయకుల ఒంటెద్దు విధానాలకు ప్రతిఫలంగా నిలిచింది. తెలుగుదేశం పార్టీ లో ఆ తర్వాత టిఆర్ఎస్ లో రెండు దశాబ్దాల కాలంగా మండలంలో బలమైన నాయకత్వాన్ని నెలకొల్పిన చావా రామకృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా ఆ పార్టీ విస్తరణకు బలోపేతానికి దోహదపడగా, ఇందుకు పాత కాంగ్రెస్ లోని కొంతమంది నాయకులు వీరి పట్ల ప్రతిపక్ష ధోరణిని అవలంబిస్తుండడం మండలంలో పార్టీకి కొంత నష్టాన్ని చేకూర్చే అవకాశం ఉంది. పాత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పనిచేసిన కార్యకర్తలు నాయకులు భట్టి విక్రమార్క గెలుపులో కీలక భూమికను పోషించినప్పటికీ మారిన రాజకీయ సమీకరణలతో పార్టీలో చేరిన నాయకుల బలాలను కూడా మిళితం చేసుకోవడం ద్వారా నే పార్టీ భవిష్యత్తుకు మేలు జరుగుతుందనేది నాయకులు గుర్తించకపోవడం దీనిని తొలి దశలోనే సమన్వయంపరిచేందుకు అధినాయకత్వం దృష్టిసారించకపోవడం వలన జరగాల్సి న నష్టం పంచాయతీ ఎన్నికల్లో చవిచూడడం జరిగిందనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఒక్క ఎర్రుపాలెం మండలమే కాకుండా నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో పార్టీ కొత్త పాత నాయకుల మధ్య సమన్వయం లేని పరిస్థితి తో తీవ్ర నష్టం జరిగిందనేది సుస్పష్టం. దీనికి తోడు నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో రాజకీయ విశ్లేషణలతో ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రచారం చేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని నాయకులను కార్యకర్తలను గుర్తిస్తూ అడుగులు వేయాల్సి న పరిస్థితి ప్రస్తుతం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అత్యంత ఆవశ్యకం కీలకం. దున్నపోతు ఈనిందంటే దూడను కట్టేయండి అన్న చందంగా కాకుండా కొంతమంది అనామకుల మాయమాటలతో నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును ఆ ప్రజలే ముక్కు నెలకు రాసుకుంటున్నాం అన్న రీతిలో కొనసాగుతున్న విధాన పరిస్థితులను ఇప్పటికైనా అధినాయకులు గుర్తించాల్సి న అవసరం ఉంది.

# కొండాపురం భూగర్భ గనిలో రక్షణ పక్షోత్సవాలు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 15



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గనిలో సోమవారం రక్షణ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జిఎం దుర్గం రామచందర్, విశిష్ట అతిధి రక్షణ తనిఖీ బృందం కన్వీనర్, జిఎం(ఎన్విరాన్మెంట్) కార్పొరేట్ బి. సైదులు హాజరై మాట్లాడారు. పని ప్రదేశంలో రక్షణ సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికే అత్యధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రక్షణ తనిఖీ బృందం సందర్శన, కన్వీనర్ శ్రీ బి. సైదులు గారు, జిఎం(ఎన్విరాన్మెంట్), కార్పొరేట్ నేతృత్వంలోని రక్షణ తనిఖీ బృందం కొండాపురం సందర్శించి పని ప్రదేశాలు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, అవగాహన కార్యక్రమాలు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా కార్మికులకు రక్షణపై అనేక ప్రశ్నలు అడిగి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. సింగరేణి కళాకారులు ప్రదర్శించిన రక్షణ నీ బాధ్యత లకు నాటిక అతిథులను ఆహ్వానితులను కార్మికులను ఎంతగానో ఆకట్టుకోగా ప్రత్యేకించి ముఖ్య అతిథి ప్రశంసలు అందుకుంది. అనంతరం రెస్క్యూ టీం ఆధ్వర్యంలో ఎవరికైనా ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు ప్రాణాపాయం నుండి తప్పించేందుకు నిర్వహించే ప్రథమ చికిత్సలో భాగంగా సిపిఆర్ ప్రదర్శన అందరిలో అవగాహన పెంచే విధంగా సభ్యులు డెమో నిర్వహించారు. తనిఖీ బృందంలో సభ్యులు ప్రముఖ సింగరేణి వైద్యులు డాక్టర్ టి. సురేశ్ అడిగిన పలు ప్రశ్నలకు వారు సరైన సమాధానం ఇచ్చి తనిఖీ బృందం అభినందనలు అందుకున్నారు.

కొండాపురం భూగర్భగనిలో ప్రమాదాల నివారణకు, ఎస్ ఓ పి మరియు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలులో చేపడుతున్న చర్యలపై తనిఖీ బృందం నిశితంగా పరిశీలించారు. రక్షణ పక్షోత్సవాల సందర్భంగా కొండాపురం గని ప్రాంగణం ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కళాకారులకు మరియు పనిలో అత్యంత నైపుణ్యత ప్రదర్శించిన ఉద్యోగులకు కూడా అతిథుల చేత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి. వెంకట రామారావు, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్. రమేష్ ఇంచార్జ్ ఏరియా ఇంజినీర్ వీరభద్రుడు, డిజిఎం(సివిల్) శివ ప్రసాద్ , కొండాపురం భూగర్భ గని పిఓ వేణు మాధవ్, గని మేనేజర్ పి. నరసింహారావు , ఏఐటియూసి నాయకులు మేకల ఈశ్వర్ , ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు , ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు వి. మధన్ నాయక్ , రక్షణ తనిఖీ బృందం సభ్యులు ఈ. పి. శ్రీనివాస్ , ఎస్. శ్రీనివాస్, కే. వెంకట శ్రీను గారు, శ్రీ బి. మహేందర్ , ఎం. సునిల్ కుమార్ , టి. సురేశ్, శ కే.వెంకట స్వామి పి. సందీప్, కే. నాగ మోహన్, అధికారులు సేఫ్టీ అధికారి శ్రీ మధు బాబు , సంక్షేమ అధికారిని సాయి మోనిక గ, కేపియూ జి మైన్ పి ఏ రామ్ చందర్, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లెల్లో ఎన్నికల ప్రచారం ముగిసింది

**21 సర్పంచ్ స్థానాలకు 64,142 వార్డులకు 315 మంది పోటీ**

**పోలింగ్ కు సర్వం సిద్ధం చేసిన యంత్రాంగం**

జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 15

మూడో విడతలో భాగంగా జూలూరుపాడు మండలంలోని గ్రామ పంచాయతీల ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 24 గ్రామ పంచాయతీల్లో ఒక గ్రామ పంచాయతీలో ఎన్నిక నిలిచిపోగా, రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 21 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. 21 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు మొత్తం 64 మంది, 142 వార్డులకు 315 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరంతా గత వారం రోజులుగా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. అభ్యర్థులతోపాటు మద్దతు తెలిపిన ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రచారాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారానికి గ్రామాల్లో సోషల్ మీడియాను వేదికగా వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రం 5గంటల వరకు మాత్రమే సమయం ఉండటంతో చివరి రోజు పల్లెల్లో అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తించారు. సర్పంచ్ అభ్యర్థులతోపాటు వార్డులకు పోటీ చేసిన అభ్యర్థులు కూడా విజయం కోసం పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. వెంగన్నపాలెం అనంతారం, బేతాళపాడు, పాపకొల్లు, మాచినేనిపేట కరివారిగూడెం, కొత్తూరు పలు గ్రామాల్లో అభ్యర్థులు తమ అభిమానులతో భారీ ప్రదర్శనలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల నిబంధనల మేరకు పోలింగ్ సమయానికి 44గంటల ముందు నుంచే బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు ఏవిధమైన ప్రచారాలు నిర్వహించరాదు. అలాగే ఇతర ప్రదేశాల నుంచి వచ్చిన వ్యక్తులు సంబంధిత గ్రామపంచాయితీ పరిధిలో ఉండకూడదనే నిబంధనలున్నాయి. ఈ సైలెన్స్ పీరియడ్లో ప్రజలు గుంపులుగా చేరరాదని జిల్లా యంత్రాంగం సైతం స్పష్టం చేసింది. మరోవైపు బుధవారం పోలింగ్ నిర్వహణ కోసం ఎన్నికల యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా మండలంలో మొత్తం 12 రూట్లను గుర్తించి నలుగురు జోనల్ అధికారులు, 12 మంది రూట్ ఆఫీసర్లు ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయనున్నారు. 174 పోలింగ్ కేంద్రాలకు గాను 208 మంది ప్రిసైడెంట్ ఆఫీసర్లు, 252 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లతోపాటు పలువురు సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. ప్రత్యేకంగా 5 హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేశారు. మరోవైపు ప్రశాంత పోలింగ్ నిర్వహణ కోసం పోలీస్ శాఖ తగు చర్యలు చేపట్టింది.